JEE MAIN - 2022
తెలుగు రాష్ట్రాలలో వచ్చిన ఆలిండియా ఓపెన్ కేటగిరి బెస్ట్ ర్యాంక్ 4 వ ర్యాంక్ ఆ బెస్ట్ ర్యాంక్ నారాయణదే. మరెవ్వరికీ రాలేదు.
ALL INDIA 1 4 8 10
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

JEE MAIN - 2022
జెఈఈ మెయిన్ ఆలిండియా అన్ని కేటగిరీలలో 150 లోపు 151 ర్యాంకులతో నారాయణదే అగ్రస్థానం
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

epaper.vaartha.com WWW.VAARTHA.COM
కరీంనగర్ fb.com/vaartha
PUBLISHED FROM KARIMNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
9-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 190, పేజీలు : 8+16 వెల : 6.50




ఐఐటి ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌ని రూపొందించిందే
నారాయణ
అందుకే నారాయణ విద్యార్థులు
ఆల్ ఇండియా టాపర్లుగా నిలిచారు
వివిధ కేటగిరీల్లో నారాయణ సాధించిన టాప్ 100 లోపు ర్యాంకులు
11 GNANA MAHESH. VETCHA App No. 220310350110
11 SAI ADITYAK K App No. 220310405923
14 RUPESHBIYANI BIYANI App No. 220310176916
14 VENKATA KRISHNA SAI S G App No. 220310421003
14 SNEHITH REDDY PODDUTURI App No. 220310240816
14 MITHILA BANOTH App No. 220310127122
17 DHYEYA VAKKALAGADDA App No. 220310246500
17 PRAVEEN KUMAR REDDY P App No. 220310056254
18 NAGA SASIBHUSHAN Y App No. 220310176902
18 V SAI SIDDHARTHA App No. 220310484701
18 KRISH JOHNSON App No. 220310055521
19 J.SAI MOKSHITH App No. 220310187584
19 M. SAI NIKHIL App No. 220310094016
21 RASHMITA K App No. 220310353957
22 V JITENDER App No. 220310489636
23 AKSHATH REDDY A App No. 220310170765
23 M LOKESH App No. 220310184179
25 B SRIDHAR App No. 220310480410
26 A. SRIKAR App No. 220310263565
26 MOURYA VATS App No. 220310252694
27 LAKSHMI SAI LOHITH REDDY P App No. 220310455615
28 SAI PRASANTH GANDI App No. 220310265215
28 B.HEMANTH App No. 220310333519
30 T SAI KRISHANA App No. 220310377899
32 TOUSIF AHAMAD P App No. 220310233477
32 D.RADHA KRISHNA App No. 220310418249
33 SAI SHASANK GEDDA App No. 220310359067
34 JATIN CHOWHAN App No. 220310354178
34 BANOTHU BHARATH App No. 220310810082
35 S.RISHITHA App No. 220310337090
37 RAMARAKESH M App No. 220310188484
39 NITHIN NATANAEL B App No. 220310449862
41 REDDI LEELA JOGEENDAR SAI App No. 220310353235
45 G KOVIDA App No. 220310211303
47 V MAHESH KUMAR App No. 220310152452
47 YADALA VENKATA SIVA SURYA App No. 220310184089
48 CHAITANYA SAI TEJA GANIPA App No. 220310346482
53 KARTHEKEYA KRISHNA C App No. 220310431062
53 B. SIVA SANKARA V P App No. 220310686557
54 ARIHANT VASHISTA App No. 220310202161
54 JWALA LIKHITHA REDDY M App No. 220310328036
56 SHISHIR R.K App No. 220310020374
58 PANKAJ NATH V App No. 220310643081
59 S.MADAN App No. 220310133191
60 PRANAV RAMESH App No. 220310025396
61 ANUDEEP GANNOJU App No. 220310437605
63 SAKETH NAGIRI App No. 220310694842
64 VENKATA SREEKAR REDDY G App No. 220310502539
64 MONIKA CH App No. 220310500193
64 N VISHNU TEJA App No. 220310305034
66 ADITYA SRIVASTAVA App No. 220310201809
67 D V V JAYANTH KUMAR REDDY App No. 220310458943
68 M BHAVESH CHOWDARY App No. 220310121439
68 BLOOMY KATTUPALLI App No. 220310185399
72 MOHAMMED MURTUZA App No. 220320082443
73 SAI SRINIVAS SRIKANTAM App No. 220310056118
73 MOHAMMAD MANSOOR S App No. 220310179815
76 KANDI JAYANTH REDDY App No. 220310382981
76 YASWATH SAI. VALETI App No. 220310359697
79 PRIYANKA. AMITI App No. 220310363083
80 AMRUTH RAJ MEDIKONDA App No. 220310541063
82 ABRAR SYED App No. 220310121507
83 VENKATESH AKULA App No. 220310440361
84 BHUKYA RAHUL DEV App No. 220310462817
85 ARNAV JAIN App No. 220310202533
85 DANIEL RICH K App No. 220310408247
85 BANOTH RAKESH App No. 220310137965
86 SAI SPOORTHI MUNNANGI App No. 220310178218
86 PINNU KOUSHIK App No. 220310290370
87 BHAVYA SRI.M App No. 220310360324
87 KUSUMA E App No. 220310453739
89 SRI RAM S App No. 220310262570
89 SASIDHAR REDDY V App No. 220310500185
90 LAKSHMI PADMAVATHI M App No. 220310123456
93 GNANA MAHESH.VETCHA App No. 220310350110
96 R.NIKHILESH App No. 220310193778
97 OJAS MAHESHWARI App No. 220310201378
97 TALLAMAPURAM DILEEP App No. 220310205870
99 AKULA CHAITANYA SRI App No. 220310301071
99 V SRICHARAN App No. 220310725275
99 PREETHAM BATTULA App No. 220310497782
100 LIKHITHA KOLLI App No. 220310207895
100 M N M P RANGA SAMPATH App No. 220310640934
100 VISHAKHA AGARWAL App No. 220310096658
JEE-MAIN & ADVANCED
LONG TERM COACHING-2023
CLASSES START FROM
12-08-2022
VISAKHAPATNAM PH: 8179881292
MADHAPUR (HYD) PH: 9912342888
VIJAYAWADA PH: 1800 102 3344
TOTAL SELECTIONS ALL CATEGORIES
16029
SRAMAYEVA JAYATHE
నారాయణ
విద్యాసంస్థలు
Toll Free: 1800 102 3344
SUBSCRIBE
www.narayanagroup.com




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM కరీంనగర్ : fb.com/vaartha

PUBLISHED FROM KARIMNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM 9-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 190, పేజీలు : 8+16 వెల : 6.50



వార్త

ఓర్పు చేదుగానే ఉంటుంది. కాని దాని ఫలితం మాత్రం మధురంగా ఉంటుంది.

-రూసో

# 'సహకారా'నికి చికిత్స అవసరం!

రైతులు, కార్మికులు, తదితర నిరుపేద వర్గాలను వడ్డీవ్యాపారులు, దళారుల కబంధహస్తాలనుండి కాపాడి అవసరం మేరకు ఆర్థికసహాయం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతో ఏనాడో ప్రారంభించిన సహకారవ్యవస్థ రాను రాను పతనావస్థకు చేరుకుంటుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలకేకాక, పట్టణాల్లో కూడా ఎన్నో పేదవర్గాలకు కల్పతరువుగా ఉన్న ఈ సహకార రంగం మితిమీరిన రాజకీయజోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో క్షీణదశవైపు అడుగులు వేస్తున్నదేమోననిపిస్తున్నది. సహకార రంగాన్ని మరింత పటిష్టంచేసి అన్ని వర్గాలకు ఈ సేవలు విస్తరింపచేసేందుకు పాలకులు ఎప్పటికప్పుడు ప్రయత్నాలు చేస్తున్నా ఈ రంగం ప్రాధాన్యత గూర్చి ఎంతగాచెప్తున్నా అంతకు రెట్టింపుస్థాయిలో ఈ వ్యవస్థ దిగజారిపోతున్నది. దేశవ్యాప్తంగా ఎన్నో సహకార సంఘాలు, సహకార బ్యాంకులు మూతపడ్డాయి. మరికొన్ని అదేదారిలో పయనిస్తున్నాయి. ఈ పరిస్థితిని ఇలాగే కొనసాగనిస్తే అసలు సహకారవ్యవస్థ ఉంటే ప్రశ్నార్థకంగా మారుతుందని అనేకమంది సహకార ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విశ్వసనీయతను కోల్పోయిన కొన్ని సహకార బ్యాంకులు మళ్లీ ప్రజలనమ్మకాన్ని సంపాదించుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. 2011-21మధ్య పదేళ్లకాలంలో గుజరాత్, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల్లోని వివిధపట్టణాల్లో సహకార బ్యాంకులు ప్రజలకు సేవలు అందించడంలో ఘోరంగా విఫలమయ్యాయి. అనేకప్రాంతాల్లో అక్రమాలకు పాల్పడడం, చట్టాన్ని ఉల్లంఘించడంతో ఈ పట్టణ బ్యాంకులకు రిజర్వు బ్యాంకు జరిమానా కూడా విధించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒకనాడు పేరుగాంచిన చార్మినార్, కృషి, వాసవి, ప్రువిడెన్షియల్ లాంటి పట్టణబ్యాంకులెన్నో ఖాతాదారులను నిలువునా ముంచాయి. పట్టణరంగంలో సహకార బ్యాంకుల పరిస్థితి అలావుంటే గ్రామీణ రంగంలోని సహకార సంఘాలు, బ్యాంకుల పనితీరు ఏమాత్రం ఆశాజనకంగా లేదు. వేలాది సహకార సంఘాలుమూగనోము పట్టాయి. పాలకులు ఒకపక్క ప్రైవేట్ వడ్డీని కట్టడిచేసి మరొకపక్క సహకార వ్యవస్థ నుంచి రుణాలు పొందే అవకాశం లేకుండా చేయడంతో రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. ఇక కౌలు రైతుల పరిస్థితి గూర్చి పాలకులు ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా, ఆచరణకు వచ్చేసరికి ఏమాత్రం ప్రయోజనం లేకుండాపోతున్నది. వాస్తవంగా చూస్తే పూర్వీకుల నుంచి రైతులను, కూలీలను ఆదుకునేందుకు ఏదోఒక రూపంలో అప్పులు అందించే వ్యవస్థ ఉండేది. గ్రామంలోని అవసరాలను బట్టి రైతులకు రుణ సహాయం అందించేవారు. దిగజారిపోతున్న మానవ విలువలతోపాటు ఆవ్యవస్థ కూడాకేవలం లాభాపేక్ష ధ్యేయంగా మారి అధికవడ్డీలు, అపరాధ వడ్డీలంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 'నాగు'లంటూ పంటకాలానికి బస్తాకు రెట్టింపు వసూలు చేసే విధానం చోటు చేసుకున్నది. ఇది ప్రధానంగా తెలంగాణప్రాంతంలో విపరీతంగా పెరిగిపోయింది. అపరాధవడ్డీ చెల్లించలేక ఎన్నోకుటుంబాలు వీధిన పడ్డాయి. దీనినుంచే వెట్టిచాకిరి ఆవిర్భవించింది. అప్పులు ఇవ్వడం, వడ్డీల కింద ఏళ్లతరబడి చాకిరి చేయించుకోవడం ఆనాడు కొందరు భూస్వాములకు అలవాటుగా మారిపోయింది. మొత్తం మీద అప్పులతో సతమతమవుతున్న గ్రామీణ పరిస్థితు లను అర్థం చేసుకున్న ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం1904లో సహకారవ్యవస్థకు శ్రీకారం చుట్టింది. 1911 మార్చి 17న గుంటూరులో జిల్లాస్థాయి సహకార బ్యాంకు ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్యదేవర కాళేశ్వరరావు, భోగరాజుపట్టాభి సీతారామయ్యలాంటి పెద్దలు కలిసి విజయవాడ కో ఆపరేటివ్ బ్యాంకును స్థాపించారు. అందులో నుంచి విడిపోయిన పట్టాభి సీతారామయ్య భూములను తనఖా పెట్టుకొని దీర్ఘకాలిక రుణాలు ఇచ్చే భూతనఖా బ్యాంకులను భారతదేశంలో మొట్టమొదటిసారిగా కృష్ణజిల్లా, గుడ్లవెల్లూరులో 1925అక్టోబరు 31వ తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణరంగంలో రుణవసతులు కల్పించడంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత ఎన్నోమార్పులు, చేర్పులతో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964సహకార చట్టం వచ్చింది. రైతులకష్టాన్ని, వడ్డీ, చక్రవడ్డీరూపంలో దోచుకుంటున్న కొందరు వ్యాపారులు, పెత్తందారులకు అది కొంతమేరకు ఇబ్బందులు కలిగించినా రైతులకు మాత్రంవరప్రసాదంగా పరిణమించింది. ఆనాడు వడ్డీ వ్యాపారస్తులకు చెందిన వ్యక్తులు డబ్బులువసూలు చేయడంలో ఎంత కర్కశంగా వ్యవహరించేవారో ఇప్పటికీ కథలుకథలుగా చెప్పుకుంటారు. వంటపాత్రలు, వ్యవసాయ పనిముట్లు ఎత్తుకెళ్లేవారు. మొత్తమమీద గ్రామీణరంగంలో సహకార పరపతి వ్యవస్థ అంచలంచెలుగా ఎదిగి గ్రామగ్రామానికి విస్తరించింది. తెలంగాణ రాష్ట్రంలోని ముల్కనూరు, అంకాపూర్ తదితర సొసైటీలు రాష్ట్రంలోనేకాదు దేశంలోనే గుర్తింపు పొందాయి. మనదేశం నుండే కాదు ఇతర దేశాల నుంచి కూడా ముల్కనూరు సొసైటీకి అధ్యయనం కోసం ఎంతో మంది విదేశీ ప్రతినిధులు వచ్చివెళ్లేవారు. అవేకాదు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సొసైటీలు రైతులకు అపార సేవలు అందించి ఆదర్శంగా నిలిచాయి. కానీ గత రెండు, మూడు దశాబ్దాలుగా సహకార వ్యవస్థ తిరోగమనంవైపు పయనిస్తున్నదేమోననే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ జోక్యం పెరగడం, ఆదాయవ్యయాలతో సంబంధంలేకుండా ఇష్టానుసారంగా ఉద్యోగులను నియమించారు. ఇక అవకతవకలకు, అవినీతికి అంతేలేకుండాపోయింది. చివరకు అనేక బ్యాంకులు, సొసైటీలు అప్పులు ఊబిలో కూరుకుపోయాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. ఎంతో పవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ వ్యవస్థకు తూట్లు పొడవకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి.

ఇతరుల నుండి నీవు ఏమి ఆశిస్తావో దానినే నీవు ఇతరులకు చేయడం నిజమైన మానవధర్మం.



వివేకానంద

అందరిలోనూ శక్తిసామర్థ్యాలు ఎంతో కొంత ఉంటాయి. వాటిని వినియోగించుకోవడంలోనే అసలు సమస్య ఉంటుంది.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### సమాజం స్పందించాలి

తన అభ్యంతరకర వీడియోకాల్ బయటకు రావడంతో దిక్కుతోచని హిందూపురం పార్లమెంటు సభ్యుడు కమ్మకులస్తుల కుట్రగా అభివర్ణించడం అతని అహంకారానికి పరాకాష్ఠ అని చెప్పాలి. రాజకీయ పార్టీలు ఇలాంటి పోకడలను ప్రోత్సహిస్తుంటే సమాజం చూస్తూ మిన్నక ఉండకూడదు. అసలా వీడియోనే సభ్యసమాజం తలదించుకునేలా ఉంది. అదీ ఓ పార్లమెంటు సభ్యుడుది కావడం చరిత్రలో ఇదే మొదటిసారి. ఆయనపైఇప్పటికే పలుక్రిమినల్ కేసులు నమోదు అయి ఉన్నాయి. మరి అవి ఎవరి కుట్రతో నమోదు అయ్యాయి. సమాజం ఇటువంటివికృత పోకడలపై గట్టిగా స్పందించాలి. ఇలాంటి వారిని ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవడం ప్రజలతప్పు. రాజకీయ పార్టీలు మనుగడ కోసం కులద్వేషాలు రెచ్చగొట్టడం గర్హనీయం!

-జి.భారతి, ఏలూరుజిల్లా

### చెల్లని ఓట్లపై జాగ్రత్త

రాష్ట్రపతి ఎన్నికల్లో చెల్లని ఓట్లు నమోదు కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. దేశం మొత్తం మీద 53 ప్రజాప్రతినిధులు చెల్లని ఓట్లువేశారు. అందులో 15మంది ఎంపిలు, 38 మంది వివిధ రాష్ట్రాల ఎమ్మెల్యేలు ఉన్నారు. తెలంగాణ నుంచి కూడా ఒక ఎమ్మెల్యే చెల్లని ఓటు వేయడం జరిగింది. ఐదేళ్ల క్రితం 2017 జులైలో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలో దేశవ్యాప్తంగా 77 చెల్లని ఓట్లు నమోదయ్యాయి. ఈసారి బ్యాలెట్ పేపర్‌లో ఉన్నదిఇద్దరే అభ్యర్థులు. అయినా మన ఓటరు మహాశయులు పొరపాటు చేశారు. ఒకప్పుడు చట్టసభల్లో చదువుకొనని వారి ప్రాతినిధ్యం ఉండేది. కాని ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అయినా ఓటుహక్కుకూడా సద్వినియోగం చేసుకోవడం తెలియని ప్రజాప్రతినిధులు ప్రజలకుఏపాటి సేవలు అందించగలరు. త్వరలో జరగబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికలోనైనా చెల్లని ఓట్లు నమోదు కాకుండా కేంద్రఎన్నికలసంఘం అధికారులుచర్యలు చేపట్టాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### సంక్షేమం ఓ బూటకం!

రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా చెల్లించవలసిన నిధులను జమ చేయకపోవడంతో రెండు లక్షల మంది గర్భిణులు అయిదువేల రూపాయల సహాయాన్ని కోల్పోయారు. అలాగే అన్న క్యాంటీన్లలోఅవినీతి జరిగిందని, నిగ్గుతేల్చి తిరిగిప్రారంభిస్తామని నమ్మబలికారు. మూడు సంవత్సరాలు గడిచినా అతీగతీ లేదు. పేద ముస్లింల వివాహ సందర్భంగా దుల్హన్ పథకం ద్వారా ఇచ్చే రూ.50వేలులక్షకు పెంచుతామని అసలు పథకాన్నే అటకెక్కించారు. మరల సమీక్షించి అమలుచేస్తామని ప్రకటనలు చేస్తారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వృద్ధులకు రాయితీ కల్పించాలి

సామాన్య ప్రజలు దూర ప్రయాణం చేయాలంటే ఏకైక మార్గం రైలు ప్రయాణం మాత్రమే అందుబాటులో ఉంది. కొంత మందికి బస్ ప్రయాణం పడనివారు కూడా రైలు ప్రయాణం చేస్తుంటారు. కానీ రైల్వేస్టేషన్‌లలో వృద్ధులు, వికలాంగులు ఫ్లాట్‌ఫారం మారేందుకు కొన్ని రైల్వేస్టేషన్లలో లిఫ్ట్ సౌకర్యం ఉంది. కానీ అవి స్టేషన్ రద్దీగా ఉన్న సమయాల్లో పనిచేయడం లేదు. వీల్ చైర్ కొరకు స్టేషన్ మాస్టర్లను సంప్రదిస్తే వారు సరి అయిన సమాధానం చెప్పడం లేదు. చివరకు రైల్వే కూలీలను సంప్రదిస్తే ప్రకటించిన చార్జీల కన్నా ఎక్కువ డిమాండ్ చేయడం జరుగుతుంది. ఒక్కొక్కసారి రైల్వే టికెట్ ధర కాన్న ఎక్కువ ఈ వీల్ చైర్‌కు చెల్లించవలసి వస్తుంది. వృద్ధుల పట్ల రైల్వేవారు ప్రశాంతంగా ప్రయాణం చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి. అలాగే వృద్ధులకు రాయితీలు కల్పించాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### ఎందుకీ సమావేశాలు?

కాంగ్రెస్ పార్టీకి చెందిన లోక్‌సభ సభ్యుడు పొరపాటున నోరు జారి రాష్ట్రపతిని ఏదోమాట అన్నాడనిబిజెపి సభ్యులు, మంత్రులు లోక్‌సభలో నానాయాగీ చేశారు. వివాదాలతో హోరెత్తించారు సభాకార్యక్రమాలు జరగకుండా చేశారు. కాంగ్రెస్ సభ్యుడు క్షమాపణ చెప్పాలంటూ పట్టుబట్టారు. ఎప్పుడు ప్రతిపక్షం చేసే పనులను ఈసారి పాలక పక్షమే చేసింది. ప్రజాసమస్యలు చర్చకు రాకుండా ప్రభుత్వమే అడ్డుపడింది. సమావేశాల మొదటిరోజు నుంచి అదే పనిచేస్తోంది. ఈ విషయంలో ప్రతిపక్షం కూడా ఏమి తక్కువ అనలేదు. రెండు పక్షాలకు చెందిన సభ్యులు లోక్‌సభలో బాధ్యతారహితంగానే ప్రవర్తించారు. ఇంతటి దానికికోట్ల రూపాయలు ఖర్చుపెట్టి లోక్‌సభకు ఎన్నికలు జరిపించడంఎందుకు? ఏడాదికి మూడుసార్లు సమావేశాలు నిర్వహించడమెందుకు? కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడం ఎందుకు?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఇప్పుడేమంటారు?

ముఖ్యమంత్రితో సమావేశాల్లో సొంతపార్టీ కార్యకర్తలే మళ్లించిన పంచాయతీ నిధులను తిరిగి ఇవ్వమని, పాడైపోయిన రోడ్లు బాగుచేయమని, ఇంకా అనేక ప్రజాసమస్యలను ఏకరువు పెడుతున్నారు. మరి ముఖ్యమంత్రిగారు ఇవేసమస్యలను పత్రికలు ప్రచురిస్తుంటే ఎదురుదాడి, పరుషపదజాలంతో వ్యంగ్య వ్యాఖ్యలు చేస్తున్నారు. నిజానికి మన ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికలు ఒక ముఖ్యభాగం. పత్రికా కథనాలపై వాస్తవాలను నిర్ధారించుకుని తప్పులు సరిదిద్దుకోవడం పాలకుల విజ్ఞత.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అడవి తల్లి ఒడిలోనే ఆదివాసులకు భద్రత!

**ఏలికలకు ఆదివాసీలపట్ల నిజమైన ప్రేమను కలిగి ఉంటే భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కల్పిస్తూ చట్టాలు అమలు చేయాలి. కనీస వసతులు అయినా కూడు, గూడు, గుడ్డ, విద్యావైద్య సౌకర్యాలు కల్పించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలి. ఆదివాసీలను అడవి నుండి గెంటివేసి వనరులను దోచుకోవడానికి కార్పొరేట్లకు ధారాదత్తం చేయడానికి శ్రీకారం చుట్టడం నీటిలోని చేపను ఒడ్డున వేసిన చందమే. ఆదివాసుల అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షిస్తూ అటవీ చట్టాల సవరణలను రద్దు చేసి, అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం సాగు చేసుకుంటున్న భూములకు హక్కుపత్రాలను తక్షణమే అందచేయాలి. అప్పుడు మాత్రమే ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి అర్థం ఉంటుంది.**

తరుణి

అడవియే ఆధారం, కన్నతల్లి జన్మనిస్తే అడవి తల్లి బతుకునిస్తుంది. తరతరాలుగా ఆదివాసీలు అడవిలోని పండ్లు, ఫలాలు, కందమూలాలు, తింటూ ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న పర్యావరణ ప్రకృతి ప్రేమికులు. తాత ముత్తాతల కాలం నుండి అడవిని నమ్ముకుని అడవిని జీవనాధారంగా చేసుకొని బతుకు వెళ్లదీస్తున్న దేశ మూలవాసులు. ప్రత్యేకమైన సంస్కృతి, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలు కలిగి ఉండి భారతదేశంలో అనాదిగా నివసించిన మొదటితరం సభ్యులు గిరిపుత్రులే. భారత రాజ్యాంగంలో ఐదవ, ఆరవ షెడ్యూల్డ్ గిరిజన ప్రాంతాలను షెడ్యూల్డ్ ప్రాంతాలుగా, అక్కడ నివసించే వారిని షెడ్యూల్డ్ తెగలుగా పేర్కొన్నారు. భారత దేశంలో 35 తెగలు ఉన్నాయి. షెడ్యూల్డ్ ప్రాంతాలలో విస్తారమైన ఖనిజ సంపద, సహజ వనరులను కలిగి ఉన్నాయి. పోడు వ్యవసాయం, పశుపోషణ, వేట, తేనె, చింతపండు, జిగురు, ఉసిరి, నేరేడుపళ్ల వంటి అటవీఉత్పత్తుల సేకరణను ప్రధాన వృత్తి కలిగి అడవి తల్లిఒడిలో పెరుగుతున్న కొండమల్లెలు. ఒకరి హక్కులకు ఒకరు భంగపరుచుకోకుండా సామరస్యంగా కల్మషం లేకుండా జీవించే అమాయకులు. నీతికి నిజాయితీకి మారుపేరు. డబ్బు జబ్బు లేకుండా స్వయం సమృద్ధిగా జీవితాలను కొనసాగించే వారు. ఆంగ్లేయులు రాకముందు ఆదివాసీలు స్వయం ప్రతిపత్తి స్వయం సమృద్ధిని కలిగి ఉండేవారు. వ్యవసాయ భూమితో ప్రత్యేక అనుబంధాన్ని కలిగి ఉన్న ఆదివాసీ గిరిజనులు భూమిని వాణిజ్యపరంగా కాకుండా వారసత్వ సంపదగా భావిస్తారు. అటువంటి ఆదివాసీల జీవితాలలో దాడులు, అలజడులు, సృష్టించడం జరుగుతుంది. బ్రిటిష్ పాలనలో వచ్చిన అటవి చట్టాలు, నేటి ప్రభుత్వ విధానాలు, అధికారుల ఆకృత్యాలు అడవి బిడ్డల బతుకులను చిందరవందర చేస్తున్నాయి. భూములు కోల్పోయి దిక్కులేని పక్షులు అవుతున్నారు. తినడానికి తిండి లేక ఉండడానికి గూడు లేక, కట్టుకోవడానికి బట్టలేక ఇంకా ఒంటిమీద చాలిచాలని బట్టతో తనువులను వెళ్లదీస్తున్న గిరిపుత్రులు. బతుకుతెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలసవెళ్లడంతో తమ ప్రత్యేక జీవనవిధానాన్ని కోల్పోవాల్సి వస్తుంది. జల్ జంగల్ జమీన్‌పై తమ ఆధిపత్యాన్ని కోల్పోవడంతో తీవ్ర అశాంతికి గురిఅవుతున్నారు. మొదటగా భూమి కోసం భుక్తి కోసం, విముక్తి కోసం ఆంగ్లేయులతో అడవిని సహజ వనరులను, సంపదను కాపాడుకోవడానికి పోరాటం, నేడు తమ జీవన అస్తిత్వం కోసం ఆరాటపడవలసి వస్తుంది. అనాదిగా కలప వ్యాపారులు, భూస్వాముల వడ్డీ వ్యాపారుల చేతిలో నిరంతరం దోపిడీకి బలి అవుతూనే ఉన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, అమాయకత్వాన్ని నిజాయితీని ఆసరాగా చేసుకొని అనేకరకాలుగా దోపిడీకి పాల్పడుతూ, ఖనిజాల వెలికితీతకు గనులను విస్తరించడం, అభివృద్ధి పేరిట అటవీ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయడం, నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం, ప్రస్తుతం హరితహారం పేరిట గిరిజనుల భూములను నిర్బంధంగా సేకరిస్తూ ఉండడంతో దేశ, రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీలు అల్లాడిపోతున్నారు. తమ జీవనోపాధి కోసం, తమ ఉనికి కోసం దిక్కులేని పరిస్థితుల్లో దోపిడీ పీడనలను ఎదిరించి పోరాటాలు చేయవలసి వచ్చింది. అటువంటి పోరాటాలలో రాంజీగోండు తిరుగుబాటు, కొమురం భీం తిరుగుబాటు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి గ్రామంలో 1981 ఏప్రిల్ 20న జరిగిన ఘటనలు గిరిజన భూముల అన్యాక్రాంతంపై, అన్యాయాలపై తుడుందెబ్బ సత్తాను చాటినవి. ప్రస్తుతం ప్రతి రోజు భూములను, పంటలను కాపాడుకోవడానికి ఆదివాసి స్త్రీలు, పురుషులు నిత్యం సంఘర్షిస్తున్న వైనం కనిపిస్తూనే ఉంది. తెలంగాణ సామాజిక నిర్మాణంలో ఆదివాసీలకు కీలక పాత్ర ఉంది.



నేడు ప్రపంచ ఆదివాసి దినోత్సవం

2011 జనగణన ప్రకారం తెలంగాణలో గిరిజన జనాభా శాతం 9.08 శాతం. దేశవ్యాప్తంగా ఎనిమిది శాతంగా 10 కోట్లకు మందికిపైగా ఆదివాసులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 9వ షెడ్యూల్ ప్రాంత జిల్లాలైన ఆదిలాబాద్ మంచిర్యాల నాగర్ కర్నూల్ ఆసిఫాబాద్ వరంగల్ మహబూబాబాద్ ములుగు, ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 1180 గ్రామాలు, 1229 గ్రామ పంచాయతీలున్నాయి. ఈ ప్రాంతాల అభివృద్ధికోసం దండిగా నిధులు కేటాయించి ఆదివాసీల అభివృద్ధికోసం నాగరిక సమాజంతో సమానంగా అభివృద్ధిపరిచి వారి జీవన ప్రమాణాలను పెంచాలనేదే రాష్ట్రప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, గిరిజనుల అభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం 2021-22 ఏడాదికి 11,516.21 కోట్ల బడ్జెటును, ప్రత్యేకంగా ట్రైబల్ సబ్ప్లాన్ నిధులను కూడా వెచ్చిస్తున్నట్లు చెప్పినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది. 75 సంవత్సరాల స్వతంత్ర దినోత్సవ సంబరాల సందర్భంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలకు ఆదివాసిల బతుకు అస్తవ్యస్తంగా మారింది. కనీసం ఆదివాసీ మహిళల పురిటినొప్పులకు ఆస్పత్రికి తీసుకువెళ్లడానికి కనీస రోడ్డు సౌకర్యం లేక, రోడ్డు మీదనే ప్రసవించిన సందర్భాలు కోకొల్లలు. వాగులు, వంకలు పొంగిపొర్లడంతో బయటి ప్రపంచంతో సంబంధాలుతెగిపోయాయి. విద్యావైద్య సౌకర్యాలు అంతంత మాత్రమే. నిజాం కాలంలోనే హైమండార్ఫ్ నివేదిక ప్రకారం 1946లోనే దోపిడీ నుంచి ఆదివాసీలను రక్షించడానికి ల్యాండ్ ట్రాన్స్ఫర్ రెగ్యులరైజేషన్ ప్రారంభించినప్పటికీ, 2006లో అడవి హక్కుల చట్టం తెచ్చినప్పటికీ పోడు భూముల సమస్యనిత్యం రగులుతూనే ఉంది. 1956లో గిరిజన కోపరేటివ్ సొసైటీలను, 1973-74లో ఐటిడిఏలను స్థాపించినప్పటికీ ఆదివాసులు భివృద్ధికి ఆమడదూరంలోనేఉన్నారు. ఆదివాసుల విద్యాభివృద్ధికి తోడ్పడిన ఆశ్రమ పాఠశాలల నిర్వహణ అస్తవ్యస్తంగా, ఉపాధ్యాయుల కొరతతో, భౌతిక వసతుల లేమితో నాణ్యమైన విద్య, భోజన సదుపాయాలు కొరవడి కొట్టుమిట్టాడుతున్నాయి. ఇటీవల ఆశ్రమ పాఠశాల హాస్టళ్లలో కలుషితాహారం తిన్నా పలువురు విద్యార్థులు ఆస్పత్రుల పాలైన సంగతి విదితమే. ఇదిలావుండగా ఈ మధ్యకాలంలో నయా ఉదారవాద విధానాల వెలుగులో బహుళజాతి సంస్థలకు అటవీ వనరులను దోచిపెట్టడానికి ప్రభుత్వాలు తహతహలాడుతున్నాయి. ఆదివాసుల సంక్షేమం అభివృద్ధి పేరిట అటవీ హక్కులకు తూట్లు పొడుస్తూ నూతన నిబంధనలతో సవరణల పేరిట అటవీ హక్కు చట్టాలను కాలరాసి అడవి నుండి ఆదివాసులను తరిమి, వారికి ఉనికి లేకుండా చేయడానికి పార్లమెంట్‌సాక్షిగా ప్రయత్నాలు కొనసాగుతుండడం విచారకరం. ఒకవైపు సామాన్య ప్రజల సంక్షేమమే మా ధ్యేయమని గతంలో రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ పేరిట దళితులకు అత్యున్నత పదవి అందించామని, ప్రస్తుతం ఆదివాసిబిడ్డ ద్రౌపతిముర్ముకు రాష్ట్రపతి పదవి అందించామని, దీంతో ఆదివాసుల సంక్షేమం అభివృద్ధి తారాస్థాయికి చేరిందని, చేరుతుందని ప్రచారం కొనసాగిస్తూ, మరోవైపు అడవినుండి దూరంచేసి అమాయకపు ఆదివాసీల అస్తిత్వాన్ని రూపుమాపేందుకు చర్యలు ఉండటం ఇబ్బందికరం. ఒకరికో ఇద్దరికో అత్యున్నత పదవులు కట్టబెట్టినంత మాత్రాన సామాజిక వర్గాల ప్రజలకు ఒరిగినది ఏమీలేదని గత అనుభవాల ద్వారా తెలుస్తున్నది. ఏ నినాదం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయో అర్థం చేసుకోలేనంతకాలం ప్రజలు మోసపోతూనే ఉంటారని కార్ల్‌మార్క్స్ అన్నట్లు తమ ఆలోచనలకు సంబంధించిన వారికి పాలక వర్గాలు పదవులు కట్టబెట్టి, ఆయా సామాజికవర్గాల ప్రజలకు మేలు చేశామని, అభివృద్ధిపరిచామని ప్రచారం చేస్తుండడం ఆశ్చర్యకరం. ఒకవైపు కాళ్ల కిందభూమిని లాగేసుకుంటూ వారి జీవన భద్రతకు రక్షణ లేకుండా వారి మనుగడకే ముప్పు తలపెట్టేలా ప్రభుత్వవిధానాలు, చట్టాల సవరణలు చేయడం రాజ్యాంగ విరుద్ధం. ఏలికలకు ఆదివాసీలపట్ల నిజమైన ప్రేమను కలిగి ఉంటే భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కల్పిస్తూ చట్టాలు అమలు చేయాలి. కనీస వసతులు అయినా కూడు, గూడు, గుడ్డ, విద్యావైద్య సౌకర్యాలు కల్పించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలి. ఆదివాసీలను అడవి నుండి గెంటివేసి వనరులను దోచుకోవడానికి కార్పొరేట్లకు ధారాదత్తం చేయడానికి శ్రీకారం చుట్టడం నీటిలోని చేపను ఒడ్డున వేసిన చందమే. ఆదివాసుల అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షిస్తూ అటవీ చట్టాల సవరణలను రద్దు చేసి, అటవీ హక్కుల చట్టం2006 ప్రకారం సాగు చేసుకుంటున్న భూములకు హక్కుపత్రాలను తక్షణమే అందచేయాలి. అప్పుడు మాత్రమే ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి అర్థం ఉంటుంది. ●

# కేంద్రంపై వర్గీక'రణా'నికి సిద్ధం కావాలి!


సంపత్ గడ్డం

తరతరాల అంతరాలు తొలగిపోవడానికి సమాజంలో ప్రతీ ఒక్కరూ సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం సాధించడానికి ప్రవేశపెట్టిన రిజర్వేషన్ల వ్యవస్థ వల్ల బడుగు, బలహీన వర్గాలకు ఊపిరిగా మారినప్పటికీ ఇంకా సామాజిక అంతరాలు మాత్రం తొలగిపోవడం లేదు. సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వాన్ని సాధించకుండా అనేక వర్గాలు వెనుకబాటుకు కారణం అవుతున్నాయి. అందులో ముఖ్యంగా దళితుల్లో అసమానతలు ఆధునిక కాలంలోనూ అవకాశాలు, సమానత్వాన్ని, రాజకీయ, ఉద్యోగ అవకాశాలతోపాటు ఆర్థిక స్వేచ్ఛకు ఆమడదూరంలో ఈవర్గం తరతరాలుగా వెనుకబాటుకు కారణం అవుతూనే ఉంది. దళిత వర్గాల్లో సామాజిక స్పృహ, చైతన్యం లేక ఇంకా అంధకారంలోనే జీవించాల్సిన స్థితిగతులు దాపురించాయి. భారతదేశంలో జరిగిన అనేక పోరాటాల చరిత్ర తెలిసిన సంగతులే. అయితే సామాజిక దొంతరలు తొలగించేందుకు అవసరమయ్యే రిజర్వేషన్లు సంపూర్ణంగా వెనుకబడిన వర్గాలకు అందినప్పుడే సామాజికంగా, ఆర్థికంగా ఈ వర్గాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. అటువంటి అభివృద్ధి విషయంలో కేంద్రం నాన్చుడు వైఖరివల్ల ఎస్సీ వర్గీకరణ అంశం రోజురోజుకు కనుమరగయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ఎస్సీ వర్గీకరణ న్యాయమైన సామాజిక అంశమని గతంలోనే ఉషామెహ్రా కమిషన్, జస్టిస్ రామచంద్రరాజు కమిషన్‌లు సైతం సూచించి అప్పటి కేంద్ర ప్రభుత్వాలకు నివేదికలు ఇచ్చాయి. దళిత వర్గాల్లో అంతరాలు తొలగించడానికి వర్గీకరణ అవసరమని స్పష్టం చేసినప్పటికీ కేంద్రనిర్లక్ష్య వైఖరుల వల్ల ముఖ్యంగా దళిత జనాభాలో అధికంగా ఉన్న కొన్నివర్గాల ప్రజలు తీవ్రమైన అంధకారంలోకి జారుకునే పరిస్థితి ఏర్పడుతుంది. తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పిన బిజెపి కేంద్రప్రభుత్వం ఏడు సంవత్సరాలు గడుస్తున్నా ఆ ఊసే ఎత్తడం లేదు. ఎన్నికల సమయంలో తప్పా మిగతా సమయంలో వర్గీకరణపై మాట్లాడకపోవడం నిజంగా ఆ వర్గం వారిని అణచివేయడమే అని స్పష్టం అవుతుంది. వర్గీకరణ న్యాయపరమైన అంశమని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏకగ్రీవ తీర్మానాన్ని ప్రవేశపెట్టి కేంద్రానికి పంపిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ కేంద్రం వర్గీకరణపై ఎటూ తేల్చకపోవడంతో ఆ వర్గంవారు అన్ని రంగాల్లో నష్టపోవాల్సివస్తోంది. కేంద్రం అనవసరమైన చట్టాలను తెచ్చి సంవత్సరం కాలంగా రైతులను ఇబ్బంది పెట్టే మూడు చట్టాలు తెచ్చింది. ఏడాదిపాటు వీరోచితంగా చేసిన రైతాంగ పోరాటంతో కేంద్రం వెనక్కితగ్గి ఆ చట్టాలను రద్దుచేసిందంటే ఢిల్లీ నడిబొడ్డున రైతులు చూపిన పోరాట పటిమ ఎంత శక్తివంతమైనదో అర్థంఅవుతుంది. కేంద్ర ప్రభుత్వం అనేక చట్టాలు ప్రజలు వ్యతిరేకించిన నోట్లరద్దు, ఎన్ఆర్‌సీ, జీఎస్టీ తదితర చట్టాలను తెచ్చి అమలు చేస్తోంది. వీటినిఎవరూ డిమాండ్ చేయకపోగా వ్యతిరేకించినప్పటికీ కేంద్రం మొండిగా పార్లమెంటులో బిల్లుపెట్టి చట్టాలు చేసింది. అలాగే 10 శాతం ఈబ్లుఎస్ వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేసే నిర్ణయాన్ని తీసుకుంది. దీంతో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఈ చట్టం ఊత మిచ్చేలా చేయడం బాగానే ఉంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి 2018లో ఎన్నికల మేనిఫెస్టోలో వర్గీకరణ అంశాన్ని సైతం చేర్చారు. ఓవైపు అధిక ధరలు, మరోవైపు రాజకీయ అధికారమే ధ్యేయంగా కేంద్ర సర్కారు తీరు ఉంది. రాష్ట్రాలలో ఉన్న ప్రభుత్వాలను కూల్చడం, రాష్ట్రాలకు సరైన సహాయాలు అందించకుండా పక్షపాతం వహించడం అత్యంత దౌర్భాగ్యం. సామాన్యుడు, పేదవారు బతకలేనంత భారమైన బతుకులను చేశారు. సచ్చిన శవం స్మశానానికి వెళ్లాలంటే జిఎస్టీ కడితేనే ఆ కాడు కాలాల్సిన పరిస్థితి దాపురించింది. ఏదిఏమైనా ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుపెట్టి వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎంపిలు గతంలోనూ ఈ అంశాన్ని లేవనెత్తినప్పటికీ కేంద్రం పట్టనట్లుగా దాటివేయడం శోచనీయం. పార్లమెంటులో వర్గీకరణపై పోరు చేయాల్సిన అవవరం ఎంతైనా ఉంది. పార్లమెంటు సమావేశాలలో బిల్లు పెట్టేందుకు ఒత్తిడి తీసుకురావాలి. ●

# 'తొలిమెట్టు' విద్యావ్యవస్థను గట్టెక్కించేనా?

భాస్కర్ యలకంటి

కరోనాకు ముందు జాతీయస్థాయిలో జరిగిన పలు సర్వేలు ముఖ్యంగా నేషనల్ అచీవ్మెంట్ సర్వే విద్యార్థులకు కనీస సామర్థ్యాలు లేవని తేల్చడంతో ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. చదవడం, రాయడంతోపాటు సాధారణ లెక్కలు సైతం చేయలేని దయనీయస్థితిలో ఉన్నట్లు ఆ సర్వేలు పేర్కొన్నాయి. ఇంకా ఎన్నో విస్తుపోయే విషయాలను తేల్చడంతో అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించాయి. విద్యార్థులలో నిర్దేశించిన కనీస సామర్థ్యాలను, అభ్యసన ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికను రూపొందించడమే కాకుండా విద్యార్థులు పొందిన సామర్థ్యాలను ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసే విధంగా సరికొత్త ప్రయోగానికి పూనుకున్నాయి. జాతీయ విద్యావిధానం 2020లో ప్రాథమిక స్థాయి పిల్లల్లో గట్టి పునాది వేయాలనే ఆశయంతో 'నిపుణ్ భారత్' కార్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ' పేరుతో సామర్థ్యాలను పెంచాలనే సంకల్పంతో జాతీయ విద్యాపరిశోధన శిక్షణ మండలి ఆధ్వర్యంలో కనీస సామర్థ్యాల పెంపుతోపాటు అభ్యసన ఫలితాలు రాబట్టడానికి ప్రణాళికలు రూపొందించారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక స్థాయిలో విద్యార్థులలో మౌలిక భాషా సామర్థ్యాల సాధనకు 'తొలిమెట్టు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గతంలో చదవడం, రాయడంతోపాటు అంకగణితంలో సాధారణ లెక్కలకు సంబంధించిన సామర్థ్యాలను విద్యార్థులలో పెంపొందించే ఉద్దేశ్యంతో రూపొందించిన 'త్రిపుల్ ఆర్' కార్యక్రమాన్ని కొన్నిరోజులకే అమలు చేసి పఠన సంసిద్ధతకే పరిమితం చేయడంతో ఆశించిన ఫలితాలు సాధించలేకపోయామని విమర్శకులు వాదిస్తున్నారు. దీన్ని అధిగమించే విధంగా 'తొలిమెట్టు' కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణ మండలి రూపొందించింది. గతంలో పూర్వ తరగతి సామర్థ్యాలపై పూర్తి పట్టు సాధించలేకపోయినా కొత్త ఏడాదికి బోధన సాగించేవారు. ఇప్పుడు దానికి భిన్నంగా సామర్థ్యాల సాధన, మదింపు చేపట్టనున్నారు. విద్యాసంవత్సరం మొత్తం 220 పనిదినాలలో 140 రోజులు తొలిమెట్టు ప్రణాళికను అమలు చేయనున్నారు. వారానికి ఆరు రోజుల పనిదినాలలో ఐదు రోజులు బోధనాభ్యసన ప్రక్రియలు చేపట్టి చివరి రోజు ఆ వారానికి సంబంధించిన మూల్యాంకనం చేపడతారు. పిల్లల స్థాయిని గుర్తించి కనీస సామర్థ్యాల సాధనతో ప్రారంభించిన తరగతికి చెందిన సామర్థ్యాల అభ్యసన ఫలితాలు సాధిస్తారు. తరగతి పెరిగే కొద్దీ సామర్థ్యాల



కొనసాగింపు అనేది అంతర్లీనంగా ఉంటుంది. అంటేపూర్వ తరగతి సామర్థ్యాలను కొనసాగిస్తూ కొత్త తరగతి బోధన కొనసాగిస్తారు. దానికి అనుగుణంగా కృత్యాధార బోధన కోసం వార్షిక, వార, కాలాంశ ప్రణాళికలు రూపొందించుకోవడానికి విద్యాశాఖ రూపొందించిన కరదీపిక సహాయకారిగా నిలుస్తున్నదని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రాథమిక స్థాయిలో భాష, గణితం, పర్యావరణ విద్య వేర్వేరు కావని భాషాగణిత సామర్థ్యాల సాధన ప్రధాన నినాద పునాదుల మీదనే తొలిమెట్టు కార్యక్రమం అమలు కానుంది. అంటే గణిత బోధనలో భాషా నైపుణ్యాలు అంతర్లీనంగా పెంపొందించబడతాయి. గణితంతోపాటు ఏ సబ్జెక్టును అభ్యసనం చేయాలన్నా భాష కీలకపాత్ర పోషించడం, దానికి అనుగుణంగా తొలిమెట్టు కార్యక్రమం కూడా భాషా నైపుణ్యానికి ప్రాధాన్యత ఇస్తుండడంతో విద్యావేత్తలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నారు. ప్రస్తుతం కనీస పరిజ్ఞానస్థాయి కన్నా దిగువన 52 శాతం మంది విద్యార్థులున్నారని చాలా సర్వేలు వక్కాణిస్తున్న నేపథ్యంలో తొలిమెట్టు కార్యక్రమం విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపర్చడంతో విద్యానావకు చుక్కానిలా దోహదపడనున్నదని మేధావులు సైతం అభిప్రాయపడుతున్నారు. తొలిమెట్టు కార్యక్రమాన్ని ఉపాధ్యాయవర్గాలు స్వాగతిస్తూనే విద్యావ్యవస్థలో కొన్ని ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలను ఏకరువు పెడుతున్నాయి. ఒకే పాఠశాలలో దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, 317 జీవో వల్ల ఇప్పటికీ కొన్ని సమస్యలు అపరిష్కృతంగా ఉండడం, మన ఊరు, మన బడికి నిధులు కేటాయింపు పూర్తిస్థాయిలో లేకపోవడం, సకాలంలో పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు విద్యార్థులకు అందకపోవడం, ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టకపోవడం వంటి విషయాలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమం మీద తీవ్రప్రభావం చూపనుందని, అందుకే ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాలు ఒకపక్క డిమాండ్ చేస్తున్నాయి. ఆకర్షణీయమైన తరగతి గదులు, ఆహ్లాదకరమైన వాతావరణం, నాణ్యమైన పౌష్టికాహారం పిల్లలకు అందించినప్పుడే వారిలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించబడతాయని విద్యామనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు మరోపక్క అభిప్రాయపడుతున్నారు. తరగతికి ఒక ఉపాధ్యాయుడు లేదా సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూడడమే కాకుండా పాఠశాలలో కనీస మౌలిక వసతులు, బాలికలకు ప్రత్యేక శౌచాలయాలు, తాగునీటి వసతి కల్పించి పిల్లల్లో ఉన్న సృజనాత్మక శక్తుల్ని, నైపుణ్యాలను వెలికితీసి అంతర్జాతీయ స్థాయిలో శాస్త్ర సాంకేతిక రంగాలవైపు మరలేలా ప్రోత్సహించవచ్చు. ఆ దిశగా విద్యార్థులు అడుగులు వేసే విధంగా తొలిమెట్టు కార్యక్రమం విద్యార్థుల అభివృద్ధికి పునాది కావాలి. ●

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కరీంనగర్ : fb.com/vaartha

PUBLISHED FROM KARIMNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 190, పేజీలు : 8+16 వెల : 6.50

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ




చివరిరోజు కామన్వెల్త్‌క్రీడల్లో భారత్ దుమ్మురేపింది. సోమవారం మరో నాలుగు పతకాలు భారత్ సొంతం అయ్యాయి. బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో పివి సింధు, లక్ష్యసేన్‌లు బంగారు పతకాలు సాధించారు. సింధుకు మ్యాచ్‌లో ఎడమచీలమండపై గాయమైనాకూడా తన పోరును ఆపలేదు. 20 ఏళ్ల లక్ష్యసేన్ బ్యాట్మింటన్ విభాగంలో పురుషుల సింగిల్స్‌లో స్వర్ణం సాధించాడు. బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ విభాగంలో ఫైనల్‌కు దూసుకువెళ్లిన భారత ఆటగాళ్ల సాత్విక్ సాయిరాజ్, రాంకిరెడ్డి, చిరాగ్‌శెట్టి జోడీ, ఇంగ్లండ్ ఆటగాళ్లయిన బెన్‌లేన్, సీన్ వెండీల జోడీపై వరుసగా రెండుమ్యాచ్‌ల్లోను 21:15, 21:13తేడాతో విజయం సాధించింది.

# భారత్ 'బంగారం'

## కామన్వెల్త్‌క్రీడల్లో భారత్‌కు 'పసిడి' పంటలు

## బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో సింధు, లక్ష్యసేన్‌కు గోల్డ్

## డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్, రాంకిరెడ్డి

## టేబుల్‌టెన్నిస్‌లో శరత్‌కమల్ ఆచంటకు గోల్డ్

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో చివరిరోజు భారత్ చెలరేగింది. బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో అటు పివిసింధు, లక్ష్యసేన్‌లు బంగారుపతకాలు సాధించారు. సింగిల్స్ ఫైనల్‌లో గోల్డ్‌మెడల్‌సాధించింది. కెనడా బ్యాడ్మింటన్‌స్టార్ మిచెల్‌లీను వరుసగేమ్‌లలో మట్టికరిపించింది. మరోసెట్ మిగిలి ఉండగానే విజయం నమోదు చేసింది. సింధుకు మ్యాచ్‌లో ఎడమచీలమండపై గాయమైనాకూడా తన పోరును ఆపలేదు. గోల్డ్‌కోస్ట్‌లో తనను ఓడించినమిచెల్ లీనే దెబ్బకుదెబ్బతీసి సింధు లెక్కసరిచేసింది. తన కోచ్ పార్క్‌టేసాంగ్‌ని కౌగలించుకుంది. ఇక సింధు గెలుపుతో మ్యాచ్‌నుప్రత్యక్షంగా వీక్షించిన అభిమానులు కేరింతలతో ≫7

# ఇది మహాత్ముడి దేశం

## ఆయన్ని కించపరిచేవారిని సహించం



స్వాతంత్ర్య వజ్రోత్సవాలను జెండా ఆవిష్కరించి ప్రారంభించిన సిఎం కెసిఆర్. చిత్రంలో ఎంపి కెకె

### దేశంలో పేదరికం పూర్తిగా తొలగితేనే అభివృద్ధి

### చిల్లరమల్లర రాజకీయాలతో జాతిని చీల్చేకుట్రను ఖండిస్తున్నా

### రాష్ట్రంలో భారత వజ్రోత్సవాలు అద్భుతంగా జరగాలి

### స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ప్రారంభించిన సిఎం కెసిఆర్



సోమవారం హైదరాబాద్‌లో గాంధీజీకి పుష్పాంజలి ఘటిస్తున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు8:** స్వతంత్రభారత వజ్రోత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా అద్భుతంగా జరగాలని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో సోమవారం సిఎం కెసిఆర్ త్రివర్ణ పతాకం ఆవిష్కరించి వజ్రోత్సవాలను ప్రారంభించారు. అనంతరం జాతి పిత గాంధీజికి నివాళులు అర్పించి సిఎం మాట్లాడారు. పేదరికం ఉన్నంతకాలం అలజడులు ఉంటాయని, ప్రజల ఆకాంక్షలు ఇంకా పూర్తిగా నెరవేరలేదని కెసిఆర్ పేర్కొన్నారు. అనేక త్యాగాలు, పోరాటాల వల్లే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పారు. మహాత్ముడి దేశంగానే భారత్ ఉంటుందని నమ్మే వ్యక్తుల్లో నేను ఒకడినని, విశ్వమానవుడని కీర్తించే మహాత్ముడి గురించి కించపరిచేకొన్ని దురదృష్టకర వ్యాఖ్యలు చూస్తున్నామని, కొంతమంది చిల్లర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అవి ఫలించవన్నారు. అలాంటి ఘటనలు దురదృష్టకరమని, మహాత్ముడు ఎప్పటికీ మహాత్ముడేనని అని స్పష్టం చేశారు. నేటి తరానికి స్వాతంత్ర్య పోరాట ఘటనలు తెలియవు. కొత్త తరం పిల్లలకు,కొత్తతరం రాజకీయ నేతలు చాలా మందికి తెలియదు. అనేక పోరాటాలు,త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం ≫7

## జీవన్ రెడ్డిపై హత్యాయత్నం కేసు

### నిందితుని అరెస్టు

### మరో నలుగురు పరార్

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** సంచలనం రేపిన ఆర్మూర్ ఎంఎల్ఎ జీవన్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నం కేసులో నిందితుడుగా వున్న పెద్దగాని ప్రసాద్ గౌడ్ (43)ను పశ్చిమ మండల పోలీసులు అ రెస్టు చేశారు. ఈ సందర్భంగా నిందితుడి వద్ద నుంచి తపంచా, ఎయిర్ పిస్టల్, కత్తి, ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను పశ్చిమ మండల డిసిపి జోయల్ డేవిస్ సోమవారం మీడియాకు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా మక్లూర్ మండలం కల్లాడి గ్రామానికి చె ందిన పెద్దగాని ప్రసాద్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ నాయకుడు. అతని భార్య లావణ్య కల్లాడి గ్రామసర్పంచ్‌గా పనిచేశారు. తన భార్యసర్పంచ్ అయిన తరువాత సర్కారీ పథకాల కోసం ప్రసాద్ గౌడ సొంతంగా 20 లక్షల రూపాయలు ఖర్చు చేయగా దీనికి సంబంధించిన నిధులు ప్రభుత్వం నుంచి అందలేదు. ఇదే సమయంలో సర్పంచ్‌గా వున్న లావణ్యను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. తన భార్య సస్పెండ్ కావడం వెనుక, తనకు రావాల్సిన 20లక్షల రూపాయలు నిధులు రాకపోవడం వెనుక ఎం ఎల్ఎ జీవన్ రెడ్డి హస్తం వుందని ప్రసాద్ గౌడ్ భావించాడు. దీంతో ఎం ఎల్ఎపై దాడిచేసి ప్రతీకారం తీర్చుకోవాలని అతను ≫7

# 'విద్యుత్' ప్రకంపనలు




సోమవారం హైదరాబాద్‌లో ఆందోళన చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

## లోక్‌సభలో సవరణ బిల్లుపై నిరసన

## స్థాయీ సంఘానికి నివేదించిన స్పీకర్

## రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు

**న్యూఢిల్లీ / హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** లోక్‌సభలోప్రవేశపెట్టిన వివాదాస్పద విద్యుత్ సంస్కరనల సవరణ బిల్లును పార్లమెంటు స్థాయీ సంఘానికి నివేదించారు. విపక్షాలు ఈ బిల్లుపై పెద్ద ఎత్తున నిరసన ప్రకటించడంతో లోక్‌సభ స్పీకర్ ఈ బిల్లును స్థాయీ సంఘానికి బదలీచేస్తున్నట్లు ప్రకటించారు. ఈ బిల్లులో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చేందుకు నిర్ణయించారు. విద్యుత్ పంపిణీ రంగంలో ఉన్న లోపాలన్నింటినీ తొలగించి బహుళ పంపిణీ లైసెన్సింగ్ వ్యవస్థలను అమలుకు తీసుకురావడంతోపాటు రెగ్యులేటరీ కమిషన్లకు మరిన్ని అధికారాలు, బాధ్యతలను కూడా పొందుపరిచారు. అలాగే విద్యుత్‌లోడు విడుదల కేంద్రాలపరంగా కూడా పలు సవరణలు తెచ్చారు. లోక్‌సభలో ఈ బిల్లును సోమవారం ప్రవేవపెట్టిన వెంటనే కాంగ్రెస్, టిఎంసి, ఆర్‌ఎస్‌పిపార్టీలనుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఈవివాదాస్పద బిల్లు సమాఖ్యతత్వానికి విరుద్ధంగా ఉందని, రాజ్యాంగంలో విద్యుత్ అనేది ఒక అత్యంత ముఖ్యమైన అంశమని అన్నారు.

కష్టమర్లు, వినియోగదారుల శ్రేయ స్సుకు విరుద్ధంగా బహుళ పంపిణీ వ్యవస్థలకు లైసెన్సింగ్ ఇవ్వాలని రూపొం దించారని విమర్శించారు.

**విద్యుత్ బిల్లుపై సమ్మె సైరన్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులు సమ్మె సైరన్ మోగించారు. దేశ వ్యాప్తంగా చేపట్టిన మహాధర్నా సందర్భంగా నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ పిలుపు మేరకు తెలంగాణ వ్యాప్తంగా సోమవారం విద్యుత్ ఉద్యోగులు పాల్గొని నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్రాల విద్యుత్ సంస్థల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. హైదరాబాద్‌తో సహా తెలంగాణ మొత్తం మీద విద్యుత్ సవరణ బిల్లును నిరసిస్తూ జనరేటింగ్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, డివిజన కార్యాలయాల మందు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో విధులను బహిష్కరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. కేంద్రం చట్ట సవరణ పేరుతో డిస్కంలను పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేసి కుట్టకు పాల్పడుతోందని ఆరోపించారు. విద్యుత్ సంస్థను కాపాడుకునేందుకు చేస్తున్న ఉద్యమంలో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం దిగివచ్చేంత వరకూ తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాష్టంలోని కరీంనగర్, మంచిర్యాల, సిద్దిపేట్,నిజామాబాద్, వరంగల్,ఆదిలాబాద్,సంగారెడ్డి, నల్లగొండ,కామారెడ్డి, జగిత్యాల తదితరజిల్లాల్లో విద్యుత్ ఉద్యోగులు ఆందోళనలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధ, మింట్ కాంపౌండ్‌లో జేఏసీ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు ధర్నాను నిర్వహించారు. కేంద్రం విద్యుత్ బిల్లును వెనుక్కి తీసుకునేంత వరకూ ఆందోళనలు కొనసాగిస్తామని, సమ్మెకు దిగుతామని జెఏసినేతలు హెచ్చరించారు.



# వెంకయ్య సేవలు అందరికీ ఆదర్శం

## వీడ్కోలు సమావేశంలో ప్రశంసించిన ప్రధాని మోడీ

## రాజ్యసభలో కంటతడిపెట్టిన వెంకయ్య

## ఉద్విగ్నంగా సాగిన కార్యక్రమం

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** రాజ్యసభలో భావోద్వేగం నిండుకుంది. చైర్మన్ హోదాలో వెంకయ్య వీడ్కోలు కార్యక్రమంలో ప్రధానితో సహా పలువురు సభ్యులు ఆయన సేవలను ప్రశంసించారు. చైర్మన్ సీట్లో ఉన్న వెంకయ్య సభ్యుల ప్రసంగం సమయంలో భావోద్వేగానికి గురయ్యారు. కంటతడి పెట్టారు. ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సేవలు అంకిత భావంపైనే ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. సభకు ఇది అత్యంత భావోద్వేగపరమైన క్షణంగా ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. వెంకయ్య నాయుడు కొత్త తరంతో అనుసంధానమయ్యారని ప్రధాని ప్రశంసించారు. ఆయన పని విధానం స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఏ బాధ్యత అప్పగించినా వెంకయ్య దానిపైన పెట్టే శ్రద్ధ, చూపించే బాధ్యత ప్రతీ ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. వెంకయ్య నాయుడు ≫7



స్పీకర్‌కి రాజీనామా పత్రం అందజేస్తున్న రాజగోపాల్

# రాజగోపాల్‌రెడ్డి రాజీనామా ఆమోదం

## 21న బిజెపిలో రాజగోపాల్ చేరిక, అదే రోజు బహిరంగ సభ

## నవంబర్‌లో మునుగోడు ఎన్నిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు8:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. సోమవారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని అసెంబ్లీలో కలిసిన రాజగోపాల్‌రెడ్డి తన శాసనసభ సభ్యత్వ రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఈ విషయాన్ని స్పీకర్ కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. రాజీనామా చేసిన కొన్నినిమిషాలకే ఆమోదం లభించింది. మునుగోడు అసెంబ్లీ ≫7

# జెఇఇ మెయిన్‌లో మెరిసిన తెలుగు విద్యార్థులు

## తెలంగాణ నుంచి 5 మంది.. ఎపి నుంచి 5 మందికి 100 పర్సంటైల్

## 24 మందికి 100 పర్సంటైల్ మార్కులు

## ఫలితాలను విడుదల చేసిన ఎన్‌టిఎ

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఇఇ) మెయిన్-2022 ఫైనల్ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. దేశ వ్యాప్తంగా 24 మంది 100 పర్సంటైల్‌ను సాధించగా.. అందులో 2 తెలుగు రాష్ట్రాల నుంచి 10 మంది 100 పర్సంటైల్‌ను సాధించారు.వారిలో తెలంగాణనుంచి 5మంది ఉండగా.. ఎపి నుంచి మరో 5 మంది విద్యార్థులున్నారు. జేఇఇ మెయిన్-2022 ఫైనల్ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) సోమవారం ప్రకటించింది. 100 పర్సంటైల్ సాధించిన వారిలో ఏపీ, తెలంగాణతోపాటు మహారాష్ట్ర, రాజస్థాన్, హారియాణ, అస్సాం, బీహార్, పంజాబ్, కేరళ, కర్ణాటక, జార్ఖండ్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల విద్యార్థులు కూడా ఉన్నారు. జేఇఇ మెయిన్-2022ను ఎన్‌టీఏ రెండు సెషన్‌లలో నిర్వహించింది. మొదటి సెషన్ జూన్ 24 నుంచి 30 వరకు నిర్వహించగా.. రెండో సెషన్‌ను జులై 25 నుంచి 30 వరకు నిర్వహించింది. 13 భాషల్లో పరీక్షను నిర్వహించారు. 622 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించారు. ఇతర దేశాల్లో 17 నగరాలతో కలిపి మొత్తం 440 నగరాల్లో పరీక్షను నిర్వహించినట్లు ఎన్‌టీఏ ప్రకటించింది. మొదటి సెషన్‌కు 8,72,970 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 7,69,604 మంది హాజరయ్యారు. రెండో సెషన్‌లో 6,22,034 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 5,40,242 మంది హాజరయ్యారు. పరీక్షకు జనరల్ అభ్యర్థులు 4,31,233 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో 3,78,207 మంది హాజరయ్యారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 88,085 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 83,043 మంది హాజరయ్యారు. ఓబీసీ-ఎన్‌సీఎల్ వారు 3,69,676 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 3,27,211 మంది హాజరయ్యారు. ఎస్సీ అభ్యర్థులు 1,00,085 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 85,938 మంది హాజరయ్యారు. ఎస్టీ విద్యార్థులు 37,720 మంది దరఖాస్తు చేసుకోగా.. 31,191 మంది హాజరయ్యారు. పిడబ్ల్యూడీ వారు 2804 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2480 మంది హాజరయ్యారు. నలుగురు థర్డ్ జండర్ వారు దరఖాస్తు చేసుకొని పరీక్షకు హాజరయ్యారు. మొత్తంగా 10,26,799 మంద దరఖాస్తు చేసుకోగా.. 9,05,590 మంది పరీక్షకు హాజరయ్యారు.

100 పర్సంటైల్ సాధించిన తెలంగాణ విద్యార్థులు

రూపేష్ బియాని, ధీరజ్ కోరుకుండ, జాస్తి యశ్వంత్ వీవీఎస్, బుసా శివ నాగ వెంకట ఆదిత్య, అంకిత్ ఛటోపాధ్యాయ

**ఏపీకి చెందిన విద్యార్థులు:** పెనికలపాటి రవి కిషోర్, పొలిశెట్టి కార్తికేయ, మెంద హిమ వంశీ, కొయ్యన సుహాస్, పల్లి జలజాక్షి ఉన్నారు.



# విఆర్వోల బదలీపై హైకోర్టు స్టే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 8:** విఆర్వోల బదిలీపై రాష్ట్ర హైకోర్టు సోమవారం స్టే విధించింది. 56 మంది విఆర్వోలను బదిలీ చేస్తూ ప్రభుత్వం 121 జీవోను జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బాధితులు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌ను హైకోర్టు ధర్మాసనం సోమవారం విచారణకు స్వీకరించింది. ఇప్పటికే వీఆర్వోలందరూ జాయిన్ అయ్యారని, 56 మంది మాత్రమే ఇంకా పోస్టింగ్‌లలో జాయిన్ కాలేదని ఏజీ న్యాయస్థానానికి తెలిపారు. దీంతో56 మందిని రెవిన్యూ శాఖలో కొనసాగించాలని హైకోర్టు ఆదేశించింది. రెండేళ్లుగా ఖాళీగా ఉన్న విఆర్వోలను ఇతర శాఖల్లోకి బదిలీ చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తీవ్ర వివాదాస్పదమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5485మంది విఆర్‌వోలు ఉండగా అందరినీ ఇతర శాఖల్లో సర్దుబాటు చేసేందుకు గత నెల 23న జీవో121ను విడుదల చేసిన విషయం తెలిసిందే.



## కరోనా సమాచారం

| ప్రపంచంలో |
| --- |
| మొత్తం బాధితులు 58.96 కోట్లు |
| మరణాలు-64.37 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 16,167 |
| మరణాలు - 41 |

రాష్ట్రంలో కొత్తగా **528 కేసులు** మృతులు జీరో

8లో

# టాలీవుడ్‌కు పరిష్కారం ఎప్పుడు?

**స్వయంకృతాపరాధంతోనే సమస్యలు**
**కొనసాగుతున్న షూటింగ్‌ల బంద్**
**కొలిక్కిరాని సినీసంఘాల చర్చలు**
**సంక్షోభదిశగా తెలుగు చిత్రపరిశ్రమ**

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** సంక్షోభం దిశగా కదులుతున్న తెలుగు చలన చిత్ర పరిశ్రమకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందనేది సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. ప్రధానంగా థియోటర్లలో సినిమా టికెట్ ధరల పెంపు, థియేటర్లకు ప్రేక్షకులు రాకపోవడం, ఓటీటీలో సినిమాల విడుదల తదితర పలు సమస్యలు తెలుగు చలన చిత్ర పరిశ్రమను పతనావస్థకు తీసుకెళ్లి చివరకు షూటింగ్‌లు నిలిపివేసే పరిస్థితికి చేరుకున్నాయి. చిత్ర నిర్మాణ షూటింగ్‌లు బంద్ అయి పది రోజులు కావస్తున్నా తిరిగి ఎప్పుడు ప్రారంభమవుతాయనేది పెద్ద సమస్యగా తయారైంది. ఇప్పటికే గత మూడేళ్లుగా కరోనాతో చిత్ర పరిశ్రమ కొడిగట్టే పరిస్థితికి చేరుకోగా, ఇప్పుడిప్పుడే నెమ్మదిగా కోలుకుంటోంది. ఈ పరిస్థితుల్లో చిత్ర పరిశ్రమలోని కార్మికులకు వేతానాలు పెంచాలని తెలుగు సినిమా వర్కర్ల ఫెడరేషన్ రెండు రోజులు సమ్మె చేయగా, భారీగా పెరిగిన చిత్ర నిర్మాణ వ్యయాన్ని నియంత్రించాలని ఈ నెల 1వ తేదీ నుండి నిర్మాతల మండలి (ప్రొడ్యూసర్స్ గిల్డ్) షూటింగ్‌ల బంద్‌ను ప్రారంభించింది.

ఈ నిర్ణయానికి తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి (ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్) కూడా పూర్తి మద్దతు ప్రకటించింది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు, ఇతర రాష్ట్రాల్లో జరిగే పలు తెలుగు సినిమా షూటింగ్‌లు నిలిచిపోయాయి. అయితే నిర్మాతలంతా కలిసి బంద్‌కు పిలుపునిచ్చినా మాది తెలుగు సినిమా కాదు, తమిళ సినిమా అనే పేరుతో ప్రొడ్యూసర్స్ గిల్డ్ లోని కొందరు నిర్మాతలు వారసుడు, సార్ లాంటి చిత్రాల షూటింగ్‌ను లాగించేస్తున్నారు. దీనిపై ఇప్పటికే పలువురు నిర్మాతల్లో అసంతృప్తి నెలకొంది. రవితేజ టైగర్ నాగేశ్వరావు చిత్రానికి సంబంధించి షూటింగ్ ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. ఇదే దారిలో నాలుగైదు పెద్ద సినిమాలు షెడ్యూలకి ప్లాన్ చేసుకుని వాటిని కూడా షూటింగ్‌లు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మరోపక్క సినిమాల ద్వారా వచ్చే ఆదాయం తగ్గిపోయి, నిర్మాణ వ్యయం మోయలేని భారంగా మారి నిర్మాతలే చిత్రీకరణలను నిలిపివేయడం ప్రస్తుత పరిస్థితుల్లో పెద్ద తప్పిదమనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. పెద్ద పెద్ద బడ్జెట్ చిత్రాలు, స్టార్ హీరోల సినిమాలు విడుదలైనా థియోటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

కరోనా వల్ల నెలల తరబడి సినిమా హాళ్లు మూతపడడంతో ఓటీటీల వైపు నిర్మాతలు మరలారు. దీంతో ఓటీటీలకు అలవాటు పడినవారు మళ్లీ థియోటర్లలో సినిమాలు చేసేందుకు ప్రేక్షకులు ఆసక్తి చూపడం లేదు. హీరోల రెమ్యూనరేషన్ భారీగా పెరగడం, కరోనా నష్టాలను పూడ్చుకోవడానికి, నిర్మాణ వ్యయానికి తగినట్లుగా ఆదాయం రాబట్టుకునేందుకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ పెద్దలను సినీ నిర్మాతలు కలిసి టికెట్ల ధరలను పెంచుకున్నారు.

ప్రభుత్వం అనుమతి ఇచ్చింది కదా అని హేతుబద్ధత లేకుండా టికెట్ల ధరలను పెంచేశారు. ఇప్పుడు అదే చిత్ర పరిశ్రమకు పెద్ద సమస్యగా తయారైంది. ఒక్కసారిగా వందల రూపాయల మేర టికెట్ ధరను పెంచేయడం, పెద్ద బడ్జెట్ సినిమాలకు తొలి వారంలో అదనంగా రేట్లు వడ్డించడం, స్నాక్స్, టీ వంటి వాటి ధరలు భారీగా పెరగడం పేక్షకులు ఇక థియోటర్లకు వెళ్లి సినిమా చూసే పరిస్థితి లేకుండా చేశాయి. ఇదే సమయంలో ఓటీటీల్లో చౌకగా సినిమాలు, వెబ్ సీరీస్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఓటీటీల నుండి వచ్చే ఆదాయంనకు ఆశపడిన నిర్మాతలు థియోటర్లలో రిలీజైన మూడు, నాలుగు వారాలకే వాటిలో ప్రదర్శితమయ్యేలా హక్కులు సైతం కట్టబెట్టారు.

ఓటీటీలు పరోక్షంగా థియేటర్ల ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా, శాటిలైట్ హక్కుల ధరలు పడిపోవడానికి కారణమయ్యాయి. మరోవైపు నిర్మాణ వ్యయం, థియోటర్ల అద్దెలు, ప్రదర్శన ఖర్చులు పెరిగిపోవడం మరో ప్రధాన సమస్యగా తయారైంది. ఈ నేపథ్యంలో ఇటువంటి సమస్యలను పరిస్కరించేందుకు నాలుగు కమిటీలను వేసినా ఇంత వరకూ ఎలాంటి ఫలితం రాలేదు. అలాగే ప్రొడ్యూసర్స్ గిల్డ్, ఫిల్మ్ ఛాంబర్‌లు వివిధ వర్గాల వారితో చర్చలు జరుపుతూనే ఉన్నా అవి ఇంత వరకూ ఒక కొలిక్కి రాకపోవడంతో చిత్ర పరిశ్రమకు గడ్డు కాలం ఎంత వరకూ అనేది చిత్ర పరిశ్రమలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.





జాజుల శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న వివిధ రాష్ట్రాల ప్రతినిధులు

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడుగా జాజుల

**ఢిల్లీలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక**

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** బిసి సంక్షేమసంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్ జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరి గిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ఏకక్రగీవంగా ఎన్నుకున్నారు. ఈజాతీయ కార్యవర్గ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు కేసన శంకరావు జాజుల పేరును ప్రతిపాదించగా .. సమావేశంలో పాల్గొన్న 18 రాష్ట్రాలకు చెందిన బిసి సంఘాల ప్రతినిధులు మూకుమ్మడిగా బలపరచడంతో జాజుల శ్రీని వాస్ గౌడ్ పేరును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జాజుల మాట్లాడుతూ దేశంలో బిసిల డిమాండ్లను పరిష్కరించాల్సి న బాధ్యత ఉన్నటువంటి ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదని, ప్రశ్నించాల్సి న ప్రతిపక్షాలు అడగడం లేదన్నారు. రాబోయే రోజుల్లో బిసిలను రాజకీయ పార్టీలకు అతీతంగా ఐక్యంగా సంఘటితమై రాజకీయంగా పోరా టానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇక నుంచి జాతీయ స్థాయి ఉద్యమం పాలకుల దగ్గర యాచించవని, రాజకీయాలను శాచించి మెజార్టీ ప్రజలకు రాజ్యాధికారం దక్కేలా ముందుకు సాగుతాయని ఆయన తెలిపారు. జాతీయ స్థాయి బిసి ఉద్యమ బాధ్యతలను తనభుజాలపై ఉంచిన అన్ని రాష్ట్రాల బిసి సంఘాల ప్రతినిధులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల ప్రతి నిధులు ప్రొఫెసర్ బభన్‌రావు తైవాడే (మహారాష్ట్ర), కేసన శంకర్ రావు (ఆంధ్రప్రదేశ్), ఇంద్రజిత్ సింగ్ (పంజాబ్), జాస్కర్ మహాదేవ్ (నాగపూర్), నరేష్ (బిహార్), రఘు వీర్‌సింగ్ (ఢిల్లీ), షకీల్ పాటిల్ (యూపి), శ్రీరాములు (కర్ణాటక), సచిన్ రాజోల్కర్ (పూనే), కుల్కచర్ల శ్రీనివాస్ (తెలం గాణ) నాగమల్లేశ్వర్‌రావు, కనకాల శ్యాంకురుమ, విక్రంగౌడ్, మణిమంజరి తదితరులు పాల్గొన్నారు.

## ఇక్రిశాట్ కొత్త అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్‌గా అగర్వాల్



**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** కనీసమద్దతు ధరపై కేంద్ర కమిటీ, ఇక్రి శాట్‌కు (ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ది సెమి ఎరిడ్ ట్రాపిక్స్) కొత్త అసిస్టెంట్ డైరక్టర్ జనరల్‌గా సంజయ్ అగల్వాల్‌ను నియమించింది. ఈ మేరకు ఆయన సోమవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం అగర్వాల్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తు న్నారు. ఉత్తరప్రదేశ్ క్యాడర్‌కు చెందిన 1984 బ్యాచ్ ఐపీఎస్ అయిన అగర్వాల్ అనేక విభాగాలతో సహా పరిపాలన, పబ్లిక్ పాలసీలో 37 సంవత్స రాల అనుభవం ఉంది. వ్యవసాయ శాఖ కార్యదర్శిగా, ఇక్రిశాట్ గవర్నింగ్‌లో ఎక్స్ అఫీషియో సభ్యులు తదితర బాధ్యతలను నిర్వహించారు.

## పోలీసు రవాణా, అబ్కారీ శాఖ కానిస్టేబుల్ అర్హత పరీక్ష వాయిదా

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో రవాణా విభాగంతో పాటు అబ్కారీ శాఖలో కానిస్టేబుల్ తత్స మాన పోస్టుల భర్తీకి ఈ నెల 21వ తేదీన జరగా ల్సి న అర్హత పరీక్షను 28వ తేదీకి వాయిదా వేస్తూ పోలీసు నియామక మండలి నిర్ణయించింది. ఈ మేరకు బోర్డు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ముందు గా ప్రకటించిన నోటిఫికేషన్ ప్రకారం పోలీసు రవాణా విభాగంలో 63, అబ్కారీ శాఖలో 614 కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 21 వ తేదీన అర్హత పరీక్ష జరగాల్సి వుంది. రాష్ట్రవ్యాప్తంగా జరగాల్సి న ఈ పరీక్షను పరిపాలన కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్లు రిక్రూట్‌మెంట్ బోర్డు వెల్లడించింది. ఈ పరీక్ష ఆగస్టు 28వ తేదీన ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వుంటుందని, ఇందుకు సంబంధించి అభ్యర్థులు ఈ నెల 18వ తేదీ నుంచి హాల్‌టికెట్లను పోలీసు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని బోర్డు అధికారులు తెలిపారు.

## యోగాపై గ్రంథాన్ని ఆవిష్కరించిన ఎపి గవర్నర్



యోగా శిక్షకురాలు హోతా విజయలక్ష్మి రచించిన యోగా గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ఎపి గవర్నర్ హరిచందన్

**భువనేశ్వర్, ఆగస్టు 8:** ప్రముఖ యోగా శిక్షకురాలు బిజయ్‌లక్ష్మి హోతా రచించిన యోగా ఫర్ సూపర్ ఇమ్యూనిటీ పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆవిష్కరించారు. శరీరంలోని చెడును అంతంచేసి మానసిక ఒత్తిడిని తగ్గించి మొత్తం శరీర అవయవాలను సక్రమంగా పనిచేసేటట్లుచేసే యోగ విద్యపై పూర్తి అవగాహన కల్పించే విధంగా ఈపుస్తకంలో అన్ని అంశాలను పొందుపరిచారు. అంతేకాకుండా జీవనశైలి మార్పులు, సరైన పౌష్టికాహార విలువలు వివరాలను కూడా అందించారు. యోగా వల్ల అంటువ్యాదులు, కరోనా అనంతర శారీరక రుగ్మతలు మొత్తం నయంచేసే యోగా జీవనశైలిని యోగాఫర్ ఇమ్యూనిటీ పుస్తకంలో సమూలంగా రచయిత్రి వివరించారు.

యోగాథెరపిస్టుగా నాలుగుదశాబ్దాల అనుభవం ఉన్న బిజయ్‌లక్ష్మి హోతా ఆస్తమా, అర్థరైటిస్, వెన్నునొప్పి, కేన్సర్లు వంటి వాటిపై విజయవంతంగా యోగాథెరపీతోనే నయంచేసిన అనుభవం ఉంది. అంతేకాకుండా భారత్‌లోను బయటా కూడా యోగా వర్కుషాపులు నిర్వహించారు. అనేక పుస్తకాలు వెలువరించడంతోపాటు టెలివిజన్ కార్యక్రమాలను కూడా రూపొందించారు. కుండలిని తంత్ర, యోగాలలో నృత్యరూపకాలను కూడా మలిచారు. బిజయ్‌లక్ష్మి హోతా యోగాపై పదిపుస్తకాలు రాసారు. ఒడియా వంటకాలపైనా ఒక బుక్‌రాసారు. యోగాఫర్ బిజీపీపుల్ అన్నపుస్తకానికి విశేష ఆదరణ లభించింది. ఇదే కార్యక్రమంలో ఇదే కార్యక్రమంలో గవర్నర్ హరిచందన్ బిజయ్‌లక్ష్మి దివంగత భర్త పూర్ణచంద్ర హోతా రచించిన నగ్గెట్స్ ఆఫ్ విజడమ్ అనేపుస్తకం కూడా ఆవిష్కరించారు. పూర్ణచంద్రరావు హోతా మాజీ ఐఎఎస్ అధికారి, యుపిపిఎస్‌సి మాజీ ఛైర్మన్‌గా కూడా పనిచేసారు. ప్రాథమిక హక్కులు, రాజ్యాంగపరమైన అంశాల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులు పరిశీలన, సమగ్ర విశ్లేషణ వంటివి ఉన్నాయి. ఈకార్యక్రమంలో ఉత్కళ్ వాణిజ్యమండలి ఇన్‌ఛార్జి అధ్యక్షుడు అశోక్‌కుమార్‌శార్దా, శ్రీమతి సంజుక్త శార్దాలు కూడా పాల్గొన్నారు.

## తీవ్ర ఇబ్బందులు పడుతున్న తెలంగాణ మత్స్యకారులు

**ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ ఛైర్మన్ మెట్టు సాయికుమార్**



నూతన ఫిషర్‌మెన్ కమిటీ ఛైర్మన్ ఫర్నేండోను కలిసిన మెట్టు సాయికుమార్

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టిపిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ ఛైర్మన్ మెట్టుసాయికుమార్ అన్నారు. సోమవారం ఏఐసిసి కార్యాలయంలో నూతన జాతీయ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ ఛైర్మన్ అంస్ట్రాంగ్ ఫర్నేండోను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగాణలోని పరిస్థితులను ఆయనకు వివరిం చారు. తెలంగాణ మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఉచితచేప పిల్లల పంపిణీలో అవకతవకలు, సభ్యత్వం కోసం ఇబ్బందులు, చెరువులపై ప్రభుత్వం పెత్తనం తదితర అంశాలను నూతన ఛైర్మన్‌కు వివరించినట్లు తెలిపారు. త్వరలో జరగబోయే ఆల్ ఇండియా ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించాలని కోరారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**కాంగ్రెస్ ఒబిసి సెల్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్**
**పార్టీ ఎంతో మంది బిసిలకు పిసిసి పదవులు ఇచ్చింది: మహేష్‌కుమార్‌గౌడ్**



**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, కాంగ్రెస్‌లోనే బిసిలకు రాజకీయ ప్రాధన్యత ఇస్తుందని కాంగ్రెస్ ఓబిసి సెల్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ పేర్కొన్నారు. గాంధీభవన్ ప్రకాశం హాల్‌లో కాంగ్రెస్ ఓబిసి సెల్ సమావేశం జరిగింది. ఓబిసి శక్తి సమ్మేళనం పేరుతో సమావేశం నిర్వహించింది. కాంగ్రెస్ ఓబిసి సెల్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ అధ్యక్షతన జరిగగా రాష్ట్రంలో అన్ని జిల్లాల నుంచి భారీగా ఓబిసి శ్రేణులు తరలి వచ్చింది. ఈ సందర్భంగా ఓబిసి సెల్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ బిసిలు అందరూ కాంగ్రెస్ వెంట నడవాల్సి న అవసరం ఉందన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో బిసిలకు రాజకీయంగా ఉన్నత పదవులు ఇచ్చి ప్రోత్సహించిన చరిత్ర కాంగ్రెస్‌ది అన్నారు. ఎదరు కాంగ్రెస్ పార్టీని వీడియో ఓబిసిలుగా మనమంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సి న అవసరం ఉందన్నారు. కాంగ్రెస్‌కు కార్యకర్తలే బలం అన్నారు. 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య కేవలంన 18వాతం ఓట్ల తేడానే అన్నారు. మనం కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తే ఓబిసిలను కాంగ్రెస్ బలోపేతం చేస్తుందన్నారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంతో మంది బిసిలకు పిసిసి పదవులు ఇచ్చిందన్నారు. పిసిసి, డిసిసి కమిటీలలో బిసిలకు తగిన ప్రాధన్యత ఉంటుందన్నారు. తెలంగాణ నుంచి బిసిలకు కాంగ్రెస్ పార్టీలో మంచి స్థానం లభించిందన్నారు.

ఏడు సార్లు అత్యంత కీలకమైన పిసిసి పదవి బిసిలకు ఇచ్చారన్నారు. బిసి జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ బిసిలకు ఎన్నికల్లో గెలిపించుకోలేకపోతున్నామన్నారు. 2014లో 34 స్థానాలు, 2018లలో 99స్థానాలలో 25 బిసిలకు ఇస్తే మనం ఎన్నిక గెలిచామన్నారు. ఇంతా జనాభా ఉన్న మనం మన సీట్లను ఎందుకు గెలువలేకపోతు న్నామని ఆలోచించాలన్నారు. బిసిలు ఐక్యంగా ఉంటే గెలుపు మనదే అన్నారు. రేవంత్‌రెడ్డి పిసిసి అధ్యక్షులుగా సైతం బిసిలకు మంచి అవకాశాలు ఇచ్చారన్నారు. బిసిలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. మనం కూడా కాంగ్రెస్‌ను కాపాడుకోవాలన్నారు. అవకాశాన్ని బిసిలు సద్వినియోగంచేసుకోవాలన్నారు. బిసిలకు మోడి, కెసిఆర్‌లు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. బిసిలంతా మునుగోడు సీటను గెలిపించి కాంగ్రెస్‌కు బహుమతి ఇవ్వాలన్నారు.


## విత్తన ధృవీకరణ సంస్థ ఎండి కేశవులకు స్వామినాథన్ అవార్డు

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** తెలంగాణ విత్తన ధృవీకరణ సంస్థ ఎండి, అంతర్జాతీయ విత్తన ధృవీకరణ సంస్థ (ఇస్టా) అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న డాక్టర్ కేశవులకు హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ అవార్డు లభించింది. ఈ మేరకు ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఈ అవా ర్డును ప్రదానం చేసింది. ఈ మేరకు సోమవారం చెన్నైలో తమిళనాడు గవ ర్నర్ ఆర్ఎన్ రవి చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు. అంత ర్జాతీ య స్థాయిలో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో విశిష్ట సేవలు అందించినందుకుగాను ఈ అవార్డుకు ఎంపికయ్యారు.

## పుస్తకాలు లేవు, సరిపడా టీచర్లు లేరు, స్కూళ్లలో మౌలిక వసతులు అసలే లేవు

**ట్విట్టర్‌లో పిసిసి అధ్యక్షుడు, ఎంపి రేవంత్‌రెడ్డి**


**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో శితిల భవనాలు, చాలిచాలనీ తరగతి గదులు, సరిపడా లేని టీచర్లు, నాణ్యత లేని భోజనం, సౌకర్యాల లేమి, ఎక్కడ చూసినా అపరిశుభ్ర వాతావరణం, ఇదీ రాష్ట్రంలోని ప్రభుత్వం



పాఠశాలల దుస్థితి అని టిపిసిసి అధ్యక్షులు, ఎంపి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్కారు బడుల దుస్థితిపై కాంగ్రెస్ ప్రత్యేకంగా దృష్టిసారించిందని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు, సౌకర్యాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించారు. చదువుకునే చోటు లేదు, చుదుకునేందుకు పుస్తకం లేదు, చదువులు చెప్పే గురువులు లేరు, పసి పిల్లల ప్రాణాలకు భరోసా లేదు, ఈ ఉద్యమ ద్రోహి పాలనలో అంటూ పేర్కొన్నారు. పైలం బిడ్డో అని బడికి పంపే పరిస్థితి నెలకందన్నారు. కెసిఆర్ పాలనలో అస్తవ్యస్తంగా మారిన సర్కారు బడులపై కాంగ్రెస్ నజర్ అంటూ ట్వీట్ చేశారు. అచ్చంపేట నియోజకవర్గం తాగపూర్ ప్రభుత్వ పాఠశాల ఉన్న దుస్థితిని విడియో రూపంలో ట్విట్టర్‌లో షేర్ చేశారు. పెచ్చులూడిన గోడలు, తరగతి గదుల్లో సౌకర్యాల లేమి, కలుషిత తాగునీరు, పురుగుల పట్టిన అన్నం అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలాలను వీడియో రూపంలో వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలపై సిఎం కెసిఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గతంలో ఇచ్చిన హామీలను గుర్తుచేశారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికీ పుస్తకాలు రాకపోవడం, సరిపడా టీచర్లు లేకపోవడం వంటి విషయాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## 38 లక్షల విలువైన గంజాయి పట్టివేత

**మూడు రాష్ట్రాలకు చెందిన 9 మంది అరెస్ట్**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రాజేంద్రప్రసాద్

**సూర్యాపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త:** జిల్లాలోని వివిధ మండలాల్లో పోలీసులు స్పెషల్ డ్రైవ్‌చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా గంజాయిని అరికట్టేందుకు డీజీపీ సూచనల మేరకు జిల్లావ్యాప్తంగా గంజాయి నిర్మూలనకై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు సోమవారం జిల్లా కేంద్రంలో ఎస్పీ రాజేంద్రప్రసాద్ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. మునగాల, పాలకేడు, చిలుకూరు పీఎస్ పరిధిలలో వాహ నాలను తనిఖీ చేయగా గంజాయి రవాణా గుర్తించి 4 క్వింటాల గంజాయి సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాలకు చెందిన 9మంది నిందితులను అరెస్ట్ చేశారు. అంతరాష్ట్ర సరి హద్దు చెక్‌పోస్టు రామపురం వద్ద వాహనాలను తనిఖీ చేయడంతో గంజాయి అక్రమ రవాణా మార్గాలు మళ్లించి వెళ్తున్నారని అన్నారు. గంజాయి రవాణాకు ఉపయోగిస్తున్న కార్లను స్వాధీనం చేసు కున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోకి గంజాయి రాకుండా చేయడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిషలు పనిచేస్తుందని తెలిపారు. గంజాయి పట్టుకున్న పోలీస్ సిబ్బందిని అభినందించి రివార్డులు అందించారు. సమావేశంలో కోదాడ డిఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, సూర్యాపేట డిఎస్పీ నాగభూషణం, కోదాడ మునగాల సిఐలు ప్రసాద్, ఆంజనేయులు, రాంలింగారెడ్డి, ఎస్ఐలు శ్రీనివాస్, సైదులు, బాలునాయక్ పాల్గొన్నారు.

## ప్రతిబస్తీ, గ్రామంలోనూ జాతీయ జెండా ఎగురవేయాలి

**స్వాతంత్ర్యోద్యమంలో కమ్యూనిస్టుల పాత్రను వివరించాలి: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ**

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల గడుస్తున్నా ఇప్పటికీ దేశంలో పేదరికం అంతరించి పోలేదని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. కానీ దేశంలో ఉన్న కార్పొరేట్ దిగ్గజాల ఆస్తులు అంతకంతకు పెరిగి ప్రపంచ దేశాల కుబేరులతో భారత సంపన్నులు పోటీ పడుతున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో, బస్తీలో జాతీయ జెండాను ఎగురవేసి ప్రతిజ్ఞ చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. ప్రస్తుత తరుణంలో కలిసివచ్చే లౌకిక శక్తులతో కలిసి సెమినార్లు, సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి.. స్వాతంత్ర్య సంగ్రామంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన మహత్తర, చారిత్రక పోరాటాన్ని ప్రజలకు తెలియజేయా లన్నా రు. రానున్న కాలంలో దేశ సమైక్యత, సమగ్రాభివృద్ధి, సామాజిక న్యా యం, నిరుద్యోగ సమస్యలపై రాజ్యాంగ పరిరక్షణకై పోరాటం చేయాలని రాజ్యాంగం లౌకికవాద పరిరక్షణకు ప్రతిజ్ఞ తీసుకోవాలని చాడ పిలుపునిచ్చారు.


# సింగరేణి త్రివర్ణ శోభితం కావాలి

**జనరల్ మేనేజర్లకు డైరెక్టర్ల దిశానిర్దేశం**

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య భారత వజ్రోత్స వాలను వైభవంగా జరుపుకోవాలిని, ఇందులో భాగంగా సింగరేణి కాలరీస్ త్రివర్ణ శోభితం కావాలని సంస్థ యాజమాన్యం సూచించింది. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సోమవారం ఏరియాల జనరల్ మేనేజర్లకు డైరక్టర్లు ఎస్ చంద్రశేఖర్, ఎన్ బల రామ్, డి సత్య నారాయణ దిశానిర్దేశం చేశారు. సింగ రేణి వ్యాప్తంగా ఉద్యో గులు, పొరుగు సేవల సిబ్బందికి 10వ తేదీన జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు గాను సింగరేణి వ్యాప్తంగా 70 వేల త్రివర్ణ పతాకాలను కొనుగోలు చేసినట్లు చెప్పారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్స వాల సందర్భంగా సింగరేణి వ్యాప్తగా ఈ నెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ వజ్రోత్స వాలను విజయ వంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. దేశ భక్తిని పెంపొందించేందుకు కార్యక్రమాలను నిర్వహించాలని, ఇందులో భాగంగా ఈ నెల 13 నుండి 15వ తేదీ వరకూ ప్రతీ ఒక్కరి ఇళ్లపైన జెండా ఎగరాలన్నారు. అంతేకాకుండా ప్రతీ ఒక్కరినీ భాగస్వాములను చేసేలా రక్తదాన శిబి రాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు, మహి ళలకు ముగ్గుల పోటీలు నిర్వహించాలని సూచిం చారు. ఏరియాల్లో విద్యా ర్థులతో ర్యాలీలు జరపాలని, సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టా లన్నారు. ముఖ్యంగా జాతీయ జెండాను ఎగరవేయడంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, పాటించాల్సి న నియమ, నిబంధనలపై ప్రతీ ఒక్కరిలో అవగాహన కల్పించేలా కరపత్రాలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. అంతేకాకుండా గనులు, ఇతర విభాగాల్లో విస్తృత ప్రచారం చేయడమే కాకుండా నోటీస్ వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎంలు ఎ ఆనందరావు, కె బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ ఆత్మహత్య

**పాపన్నపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ఉపాధి కోల్పోయిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ముద్దా పూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ముద్దాపూర్‌కు చెందిన దుర్గయ్య (40) మిన్పూర్, దౌలపూర్, ముద్దపూర్‌లకు ఉపాధి హామి పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వ హిస్తూ భార్య సుగుణ, ఇద్దరు కుమారులు, కుమార్తెను పోషిస్తూ ఉండేవాడన్నారు. ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్‌లను తొలగించడంతో చేసేందుకు పనులు లేక కుటుంబాన్ని పోషించే మార్గం కానరాక ఆదివారం ఇంటినుంచి వెళుతూ తమను విధుల్లోకి తీసుకోవడం లేదని, ఇక తాను మళ్లీ ఇంటికి రానని, తన శవమే వస్తుందని చెబుతూ వెళ్లిపోయాడన్నారు. ఇంటి నుంచి వెళ్లిన దుర్గయ్య నార్సి ంగిరావుపల్లి పంచాయతీ పరిధిలో గల డంప్‌యార్డు వద్ద క్రిమిసంహారకమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.



దుర్గయ్య (ఫైల్)

# వరద ప్రాంతాలలో 16 నుంచి సిఎల్‌పి బృందం పర్యటన

## మునుగోడు కాంగ్రెస్‌దే: భట్టి

**హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వరదలో జరిగిన నష్టం కంటే ప్రభుత్వం అవలంబిస్తున్న అలసత్వం వల్ల ప్రజలకు ఎక్కువ నష్టం జరుగు తుందని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. వరద ముంపు ప్రాంతాలలో జరిగిన నష్టం అంచనా వేయకుండా ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ ఈనెల 16వ తేది నుంచి సిఎల్‌పి బృందం వర్షాలు, వరద ముంపుతో జరిగిన నష్టాన్ని పరిశీలించడం కోసం పర్యటన చేస్తుందన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుతో కలిసి మాట్లాడారు. 16న భద్రాచలం వాజేడు, దుమ్ముగూడెం, సీతమ్మసాగర్, సీతారంసాగర్, ములుగు, 17న కాళేశ్వరం చెన్నూర్, మంచిర్యాల, 18న కడెం, కొమురంభీ ప్రాజెక్టులు సందర్శించనున్నట్లు బట్టి వెల్లడించారు. వరద ముంపునకు గురైన ప్రాజెక్టుల పరిస్థితులను స్వయంగా తెలుసుకుంటామన్నారు. ప్రభుత్వ తప్పిదాలను వెలికి తీసి ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. వరదల్లో మునిగిపోయిన పంటలు, ఇండ్లు, పశుసంపద, మత్స్య సంపంద నష్టాన్ని అంచచనా వేసి బాధితులకు పరిహారం అందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతామన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆనాటి స్వాతంత్ర సంగ్రామ చరిత్ర, దేశం కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటాలు, అనాటీ మహానీయుల గాథలను దేశం కోసం కాంగ్రెస్ నాయకులు చేసిన త్యాగాలను నేటి తరానికి చాటి చెప్పడం కోసం 75వ స్వాతంత్ర ఉత్సవాల సందర్భంగా ఆజాదీ గౌరవ్ యాత్ర పేరిట ఈనెల 9 నుంచి 15 వరకు అన్ని జిల్లాలో పాదయాత్రలు నిర్వహిస్తామని వెల్లడించారు.



సోమవారం హైదరాబాద్‌లో స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో పాల్గొన్న మంత్రులు

# ఇది మహాత్ముడి దేశం

వచ్చింది. ఉద్యమకారులను అనాటి బ్రిటీష్ ప్రభుత్వం దారుణంగా అణచివేసింది. ఏ దేశానికైనా స్వాతంత్ర్యం...అపురూప సందర్భం. గాంధీజీ స్ఫూర్తితోనే అమెరికా అధ్యక్షుడిని అయ్యానని బరాక్ ఒబామా అన్నారు. గాంధీజీ ఎన్నో త్యాగాలు చేసి స్వతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించారు. అసేతుహిమాచలం పోరాటం జరిపి స్వాతంత్ర్య తెచ్చారు. స్వాతంత్ర్యం వచ్చాక ఈ దేశాన్ని కలిపి ఉంచేందుకు ఎంతో కష్టపడ్డారు. వందల మంది సంస్థానాల అధిపతులను ఒప్పించారు. రాజభరణాలు ఇచ్చారు. జమ్ముకశ్మీర్, జునాగడ్, ఇండోర్, హైదరాబాద్.. దేశంలో విలీనమయ్యాయి. ఎన్నో వ్యయప్రయాసాల తర్వాత పుదుచ్చేరి, గోవా, సిక్కిం... భారత్‌లో కలిశాయి' అని అన్నారు. 'పేదరికం ఉన్నంత కాలం అలజడులు, అశాంతి ఉంటాయి. దేశంలో పేదరికం పూర్తిగా తొలగిపోతేనే అభివృద్ధి సాధిస్తాం. జాతిపిత గాంధీజిని కొందరు కించపరిచేలా ప్రవర్తిస్తున్నారు. మహాత్ముడు ఎప్పటికీ మహాత్ముడిగానే ఉంటాడు. మనం స్వేచ్ఛావాయువులు పీల్చేందుకు ఎందరో ప్రాణత్యాగం చేశారు. తెలంగాణ వచ్చాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం, రాష్ట్రంలో శాంతిభద్రతలు పరిఢవిల్లుతున్నాయి. భారతమాతకు సమానంగా గౌరవం ఇవ్వాల్సిన కొందరు చిల్లమల్లర మాట్లాడుతున్నారు. వారి చిల్లరమల్లర చేష్టలను ప్రతి ఒక్కరూ చీల్చి చెండాడాలి. ఐకమత్యంతో ఉండి ఈ జాతి ఔన్నత్యం చాటాలి. మహోజ్వల భారత్ నిర్మాణానికి ప్రతి పౌరుడు కృషి చేయాలి' అని కెసిఆర్ పిలుపునిచ్చారు.

ఏ దేశం స్థిరపడాలన్నా... అనేక రకాల ఒడిదుడుకులు, ఒత్తిళ్లు, దేశానికి సమగ్రత, స్వరూపం రావాలంటే చాలా సమయం తీసుకుంటుందని, దాని వెనుక చాలా ప్రయాస, శ్రమ, అనేక రకాల మేధోమధనాలు, ఆలోచనలు అవన్నీ కలగలసి ఉంటాయన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజు చాలా విచిత్రమైన పరిస్థితి ఉండేదని, ఆ సమయంలో సుమారు 584 రాజులు పాలించే సంస్థానాలుండేవని, ఆ సంస్థానాలను మహాత్మాగాంధీ, వారి వెంట ఉన్న వల్లభాయిపటేల్, జవహర్‌లాల్ నెహ్రూ తదితర పెద్దలందరు కూడా విశేష కృషి చేసి వారందరినీ ఒప్పించి, ఒక దశలో రాజులకు రాజభరణాలు ఇస్తామని, మిమ్మల్ని గౌరవిస్తామని, మీకు రాజ్ ప్రముఖ్ పేరుతో బిరుదులు ఇస్తాం అని ఒప్పించి, దేశాన్ని ఒకటిగా చేయడానికి వారు ఎంతో కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా మనందరి తరఫున వారందరికీ వినయపూర్వకమైన జోహార్లు, నమస్సులు అర్పిస్తున్నా అని చెప్పారు. 1947 నుంచి 1975 వరకు రకరకాల ప్రక్రియల్లో ఈనాడున్న భారత దేశం ఏర్పడానికి పరిణామాలు దారితీశాయన్నారు. ఏది ఏమైనా ఈ దేశాన్ని యధావిధిగా బ్రహ్మాండంగా కాపాడుకోవాలన్నారు. సముజ్వలంగా అంతర్జాతీయ విఫణిలో భారత్ భాసిల్లాలనే మాట మన గుండెల్లో కదలాడుతూ ఉంటుందని, వేదికపై మంత్రులు, ఎమెల్సీలు, ఎమ్మెల్యేలు, శాసనసభా అధ్యక్షులు, ఉన్నతాధికారులు, సభలో ఉన్నవారందరూ ప్రజాప్రతినిధులు ఒక పవిత్ర కర్తవ్యాన్ని తీసుకుని ముందుకు పోతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కొంతలో కొంత బాగు చేసుకోగలిగామని, రాష్ట్రం కావాలనే పోరాటం, ఆ తదనంతర కాలంలో 8 సంవత్సరాలు ప్రజలు మనకిచ్చిన అవకాశాన్ని వినియోగించుకఉని కొన్ని ప్రాథమిక మౌలిక వసతులు కల్పించుకోగలిగామని, ఇంకా పురోగమించాల్సి చాలా ఉందన్నారు. ఆర్తులు, దీనార్తులు, అన్నార్తులు, అర్థులున్నారో వారందరి సౌభాగ్యం కోసం ఈ వజ్రోత్సవ దీప్తితో మనం కంకణధారులు కావాలని అందరికీ మనవి చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రశాంత భారత దేశంలో కొన్ని చిల్లరమల్లర ప్రయత్నాలతో జాతిని చీల్చడానికి జరుగుతున్న కుట్రలను ఐక్యంగా ఖండించాలని సిఎం కెసిఆర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

మోడీ, బిజెపి విధానాలపై మరోసారి కెసిఆర్ చురకలు

ప్రధాని నరేంద్రమోడీ, బిజెపి విధానాలపై కెసిఆర్ మరోసారి చురకలంటించారు. నెగిటీవ్ ఫోర్స్‌లను చూసి భయపడాల్సిన అవసరం లేదన్నారు. చెలరేగుతున్న కూర్పును చెడగొట్టడానికి అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జాతిని చీల్చే వారి పట్ల అప్రమత్తమై ఉండాలని తెలిపారు. అవసరమైతే దేశం కోసం ముందుండి పోరాటం చేయాలని కెసిఆర్ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వజ్రోత్సవాల్లో భాగంగా 15 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు నిర్వహించనుంది.

# వారం - వర్జ్యం

9-8-2022 మంగళవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆశ్లేష
ద్వాదశి మ.2-35; మూల ఉ.10-04
వర్జ్యం ఉ.8-34 ల 10-04
తిరిగి వర్జ్యం రా.7-00 ల 8-39
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** అన్ని రంగాల్లోని వారికి బాగుంటుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**వృషభం:** కుటుంబంలో వివాదాలు తగ్గుతాయి. చిరు వ్యాపారులకు సామాన్యం.

**మిథునం:** కోర్టు వ్యవహారాలు వాయిదా. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కర్కాటకం:** ఆలోచనలు ఫలిస్తాయి. వ్యాపారులకు పోటీ అధికం.

**సింహం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. విదేశీ ప్రయాణ సూచనలున్నాయి.

**కన్య:** ప్రతికూలతలు ఏర్పడినా ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. చర్చలు వాయిదా.

**తుల:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

**వృశ్చికం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు. ఓపికతో నిరీక్షించండి.

**ధనుస్సు:** రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి బాగుంటుంది. విదేశీ ప్రయాణ సూచనలు.

**మకరం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి.

**కుంభం:** చిరు వ్యాపారులకు లాభం. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మీనం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. శుభ సమాచారం అందుకుంటారు.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# వెంకయ్య సేవలు అందరికీ ఆదర్శం

సమక్షంలో అనేక చారిత్రక ఘటనలు చోటు చేసుకున్నారని ప్రధాని వివరించారు. ఆయన అనేక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని ప్రధాని ప్రశంసించారు. వెంకయ్య నాయుడు రాజకీయాల నుంచి విరామం తీసుకుంటున్నానని, ప్రజా జీవితం నుంచి కాదనే విషయాన్ని ప్రధాని గుర్తు చేశారు. దేశంతోపాటు ప్రజల కోసం పనిచేసే వ్యక్తులకు వెంకయ్య నాయుడు అనుభవాల నుంచి నేర్చుకొనే అవకాశం ఎప్పటికీ ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు. వెంకయ్యతో కలిసి పనిచేసే అవకాశం దక్కిందన్నారు. వెంకయ్య భాష, సంభోదన తీరు ప్రేరణ కలిగిస్తాయని చెప్పారు. వెంకయ్య జనాదరణ ఉన్న నేతగా ప్రధాని అభివర్ణించారు. వెంకయ్య భాషలో సున్నితత్వం, గంభీరణ ఉంటాయన్నారు. వ్యక్తి పురోగతికి ప్రాంతం, భాష అడ్డుకావాని చెప్పారు. శాసనసభ్యుడి నుంచి సుదీర్ఘకాలం రాజ్యసభ సభ్యుడిగా ఆయన వ్యవహార శైలి ఎప్పటికీ ఆదర్శనీయమన్నారు. ఇక, ప్రతిపక్ష నేత మల్లిఖార్జు ఖర్గే తనకు వెంకయ్యతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. ఆయన సభాధ్యక్షుడిగా వ్యవహరించిన సమయం ఎప్పటికీ నిలిచిపోతుందని చెప్పుకొచ్చారు. టిఎంసి ఎంపి డెరెక్ ఓబ్రెయిన్ ప్రసంగిస్తున్న వేళ, వెంకయ్య కుటుంబ నేపథ్యంలో ఆయన బాల్యం కష్టాల గురించి వివరిస్తున్నప్పుడు వెంకట్య కంట తడి పెట్టారు. భావోద్వేగానికి లోనయ్యారు. వెంకయ్య సాధారణ రైతు కుటుండం నుంచి వచ్చి, ఈ స్థాయికి ఎదిగారని ప్రశంసించారు. ఎవరి ప్రాంతీయ భాషల్లో వారు ప్రసంగించే అరుదైన అవకాశం ఇచ్చిన వెంకయ్య తీరు అభినందీయమని చెప్పిన డిఎంకె సభ్యులు ఆయన స్నేహ పూర్వక వ్యక్తి అంటూ అభినందించారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:08/08/22

DAY - SINGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 443316
2nd Prize Rs.7000/- 58702
3rd Prize Rs.3500/-
21570 26364 30972 40525 50860
53039 61633 61799 78016 85109
4th Prize Rs.200/-
0211 0364 0707 0768 1851 2781 4462
5338 6510 9712
5th Prize Rs.100/-
0697 0824 1521 2060 3108 3653 6661
7509 8756 9719
6th Prize Rs.50/-
0053 1671 3461 4996 5968 7745 9268
0175 1711 3531 5036 6063 8053 9317
0204 2078 3619 5056 6527 8094 9355
0433 2170 3626 5240 6531 8172 9372
0463 2206 3750 5325 6857 8204 9442
0498 2654 3752 5413 6948 8279 9506
0592 2776 4066 5439 6958 8287 9632
0684 2847 4201 5478 7175 8597 9656
0711 2959 4222 5495 7259 8607 9728
0854 2969 4358 5505 7465 8776 9781
0886 3048 4367 5585 7501 8784
0966 3157 4503 5661 7570 8791
1069 3169 4575 5900 7640 9206
1257 3237 4761 5916 7657 9217
1367 3344 4926 5951 7669 9241

DAY - KUIL SERIES Dr No:147
1st Prize Rs.100000/- 839824
2nd Prize Rs.7000/- 05205
3rd Prize Rs.3500/-
15162 19883 20588 46656 52297
68835 83241 83644 86066 94274
4th Prize Rs.200/-
0942 2036 2952 3367 4405 5678 6730
6883 8850 9937
5th Prize Rs.100/-
0412 1713 2289 2802 2889 3320 3555
7332 8248 8569
6th Prize Rs.50/-
0112 1360 2392 4563 6267 7466 9069
0252 1437 2416 4608 6271 7501 9144
0366 1469 2583 4667 6392 7590 9262
0413 1481 2772 4779 6420 7627 9265
0440 1495 2987 4836 6455 7761 9376
0679 1557 3389 4861 6495 7769 9398
0748 1723 3613 4925 6609 7844 9523
0774 1735 3745 5077 6628 7856 9553
0879 1813 3846 5114 6631 7897 9647
0890 1973 3941 5199 6668 7983 9743
0931 2057 3995 5282 6802 7991
1076 2067 4028 5326 6945 8418
1141 2210 4071 5699 7143 8615
1258 2301 4234 6029 7206 8700
1302 2306 4500 6238 7345 8703

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:08/08/22

DAY - ROSA SERIES Dr No:147
1st Prize Rs.100000/- 945149
2nd Prize Rs.7000/- 38998
3rd Prize Rs.3500/-
17002 17731 21696 23766 26879
38243 38951 73071 76248 78084
4th Prize Rs.200/-
0202 2939 4127 4621 5571 7092 7154
9000 9515 9600
5th Prize Rs.100/-
0318 0693 0764 1386 3191 5210 6764
7373 7582 8153
6th Prize Rs.50/-
0002 2001 3200 5119 6526 7978 9128
0049 2122 3263 5174 6674 8036 9294
0383 2295 3435 5264 6887 8166 9473
0419 2481 3551 5390 6966 8186 9524
0761 2619 3742 5537 7100 8209 9539
1003 2627 3761 5570 7160 8294 9645
1132 2635 3909 5725 7295 8369 9672
1253 2828 3973 6012 7426 8385 9746
1313 2870 4165 6122 7483 8439 9909
1402 2884 4254 6151 7557 8545 9968
1410 3017 4423 6161 7577 8709
1481 3032 4569 6175 7610 8773
1569 3052 4679 6255 7917 8850
1700 3146 4881 6326 7958 8989
1899 3188 4935 6513 7969 9047

DAY - DEER SERIES Dr No:147
1st Prize Rs.100000/- 382971
2nd Prize Rs.7000/- 00801
3rd Prize Rs.3500/-
01143 30528 39357 40589 45977
59050 59670 87709 92230 94652
4th Prize Rs.200/-
0740 1442 1598 3381 3878 5479 8217
9134 9738 9924
5th Prize Rs.100/-
0015 1983 2019 3105 3554 5102 5853
6125 6325 7309
6th Prize Rs.50/-
0052 1271 2597 4175 5201 6918 9332
0110 1546 2707 4245 5294 7240 9376
0132 1555 2752 4300 5554 7744 9569
0137 1675 3080 4312 5633 7781 9597
0142 1854 3095 4329 5769 8012 9612
0169 1884 3118 4357 5866 8126 9632
0193 2041 3526 4407 5920 8240 9668
0217 2043 3556 4452 6025 8244 9813
0452 2106 3695 4458 6090 8297 9877
0494 2114 3782 4634 6189 8326 9961
0627 2196 3805 4655 6219 8362
0697 2269 3929 4956 6314 8421
0804 2301 3938 4985 6540 8436
0901 2420 3943 5133 6605 8616
1085 2478 4159 5192 6628 8837

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:08/08/22

DAY - THANGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 439793
2nd Prize Rs.7000/- 78743
3rd Prize Rs.3500/-
07170 18776 32040 41468 52138
56602 57852 65908 75634 96074
4th Prize Rs.200/-
0756 1361 1404 2315 2737 3336 3592
6211 6841 8655
5th Prize Rs.100/-
1505 1820 2946 4283 6089 7589 7795
9701 9760 9812
6th Prize Rs.50/-
0234 1141 2824 4887 6416 7720 9117
0248 1183 2845 4962 6510 7892 9124
0309 1261 2899 4987 6545 8001 9239
0358 1398 3079 5202 6609 8226 9319
0425 1659 3492 5311 6611 8259 9423
0544 1708 3505 5429 6649 8319 9482
0559 1763 3529 5577 6664 8357 9654
0678 1782 3587 5698 6665 8445 9843
0755 2074 3623 6008 6917 8622 9903
0826 2131 3627 6099 6974 8646 9948
0886 2261 4233 6229 7076 8717
0964 2269 4373 6241 7178 8829
1092 2406 4611 6298 7477 8871
1102 2467 4667 6382 7511 8950
1136 2736 4705 6383 7626 8960

DAY - VAIRAM SERIES Dr No:6
1st Prize Rs.50000/- 599628
2nd Prize Rs.7000/- 10721
3rd Prize Rs.3500/-
00211 02448 09702 16685 33655
36862 38317 67320 92200 98948
4th Prize Rs.200/-
1610 1739 2154 2548 3006 5257 5788
9547 9572 9734
5th Prize Rs.100/-
0350 2510 3961 4150 5626 7958 8199
8240 9622 9791
6th Prize Rs.50/-
0137 1361 3159 4767 6302 7960 9055
0196 1470 3178 4807 6446 8109 9167
0199 1528 3233 4921 6523 8125 9205
0341 1530 3329 5016 6752 8131 9220
0343 1646 3495 5140 6790 8171 9438
0436 1666 3666 5181 6990 8184 9647
0484 1756 3721 5444 7085 8270 9680
0530 1825 3734 5500 7126 8633 9810
0625 2140 3736 5660 7150 8637 9857
0684 2147 3908 5726 7252 8639 9933
0956 2254 4118 5844 7386 8653
1020 2496 4256 5847 7417 8754
1087 2558 4371 5951 7458 8791
1181 2595 4388 6092 7653 8803
1255 2984 4551 6123 7917 8947

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:08/08/22

DAY - NALLANERAM SERIES Dr No:147
1st Prize Rs.50000/- 561542
2nd Prize Rs.7000/- 91984
3rd Prize Rs.3500/-
13826 49030 50915 56006 58830
67980 70979 76099 83623 85262
4th Prize Rs.200/-
0349 0574 0866 1072 2690 4841 6821
8569 8586 9497
5th Prize Rs.100/-
0945 2472 2572 5310 5859 8220 8463
8891 9216 9733
6th Prize Rs.50/-
0044 1134 2986 4198 5931 7901 9312
0075 1447 3064 4254 6041 7919 9356
0101 1877 3209 4579 6097 8050 9506
0138 1978 3315 4706 6133 8051 9538
0230 2053 3472 4725 6244 8111 9566
0304 2060 3516 4729 6341 8181 9586
0645 2115 3587 4815 6699 8258 9665
0711 2158 3646 4850 6745 8283 9726
0727 2198 3659 4992 6747 8551 9750
0758 2211 3675 5332 7012 8695 9754
0835 2244 3724 5336 7477 8752
0885 2551 3741 5401 7586 8794
0967 2739 3825 5479 7649 9039
1063 2848 4147 5540 7654 9043
1101 2891 4150 5891 7703 9245

DAY - MANI SERIES Dr No:6
1st Prize Rs.50000/- 152259
2nd Prize Rs.7000/- 97173
3rd Prize Rs.3500/-
11698 28349 29020 49981 51026
56544 64775 65007 65661 92600
4th Prize Rs.200/-
1421 1894 2108 3600 3734 4127 4372
4575 8107 9392
5th Prize Rs.100/-
0093 1413 1525 1900 2622 3800 5853
7115 7710 8353
6th Prize Rs.50/-
0019 1347 2989 4114 6055 6985 8854
0078 1350 3044 4138 6110 7025 8946
0249 1360 3046 4423 6414 7349 8989
0299 1388 3117 4520 6514 7378 9083
0316 1635 3237 4632 6519 7391 9194
0340 1669 3286 4646 6535 7714 9307
0433 1718 3502 4973 6539 7723 9328
0434 1895 3546 5050 6579 7745 9452
0565 1918 3625 5136 6589 8053 9476
0637 2164 3825 5267 6632 8192 9692
0740 2204 3867 5269 6736 8223
0751 2268 3929 5396 6841 8398
0999 2522 3984 5590 6853 8480
1084 2634 4006 5886 6947 8514
1156 2736 4063 5907 6963 8793

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:08/08/22

DAY - KUMARAN SERIES Dr No:147
1st Prize Rs.50000/- 445985
2nd Prize Rs.7000/- 24160
3rd Prize Rs.3500/-
05061 22807 27092 35918 36298
43283 73579 75246 85209 99467
4th Prize Rs.200/-
1016 1162 2865 3325 4577 4906 6104
8224 9930 9945
5th Prize Rs.100/-
1874 3363 6038 6192 7012 8524 8566
8664 8908 9305
6th Prize Rs.50/-
0053 1493 2659 4738 5917 7330 8845
0373 1639 2737 4758 5932 7336 9157
0405 1794 2952 4867 5986 7426 9263
0411 1802 3019 5010 6098 7678 9371
0472 1805 3036 5145 6287 7746 9386
0594 1898 3259 5401 6557 7781 9522
0682 1913 3369 5460 6687 7835 9538
0899 1931 3807 5536 6705 7856 9605
0913 1944 3810 5546 6782 7882 9836
0999 1986 3876 5658 6801 7900 9884
1232 2033 3942 5676 6844 7903
1352 2244 4072 5707 6862 8025
1361 2321 4159 5788 7183 8312
1427 2559 4214 5840 7186 8378
1449 2567 4518 5878 7231 8462

DAY - VISHNU SERIES Dr No:147
1st Prize Rs.50000/- 643718
2nd Prize Rs.7000/- 36947
3rd Prize Rs.3500/-
09000 21485 29919 36543 40290
40498 62462 70444 80938 83883
4th Prize Rs.200/-
0143 0967 1422 1580 4349 5328 6285
6874 7746 8756
5th Prize Rs.100/-
1016 3161 4383 5797 6053 6630 6632
6870 7904 9701
6th Prize Rs.50/-
0052 1303 2922 4193 5788 7523 9529
0202 1405 2951 4533 5921 7586 9556
0212 1616 3048 4654 5922 7824 9566
0278 1649 3139 4660 6175 7991 9649
0333 1736 3234 4714 6216 8330 9720
0404 1946 3365 4776 6279 8474 9750
0523 2429 3409 4782 6281 8546 9874
0596 2587 3455 4784 6433 8592 9884
0617 2651 3460 5014 6541 8620 9905
0746 2690 3671 5057 6656 8958 9963
0775 2700 3736 5137 6657 9062
0866 2791 3786 5296 6673 9153
0990 2834 3934 5307 6778 9388
1013 2856 4025 5532 6840 9402
1289 2907 4082 5775 7495 9475

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:08/08/22

DAY - SWARNALAXMI SERIES Dr No:147
1st Prize Rs.50000/- 532124
2nd Prize Rs.7000/- 65340
3rd Prize Rs.3500/-
19287 21405 32570 43630 54832
65701 65905 76517 76826 98340
4th Prize Rs.200/-
0449 0535 2381 4560 6396 7449 8368
8963 9235 9489
5th Prize Rs.100/-
0394 0505 2246 2574 2840 3092 3309
3917 4330 8503
6th Prize Rs.50/-
0152 1357 2662 5084 6079 7230 9176
0258 1487 3047 5086 6133 7342 9249
0383 1490 3112 5207 6205 7380 9391
0480 1527 3412 5251 6281 7501 9394
0520 1789 3426 5517 6491 7740 9545
0527 1808 3497 5540 6601 7752 9549
0574 1810 3616 5541 6650 7843 9668
0621 1956 3892 5636 6718 7860 9733
0695 2000 4002 5661 6812 7952 9744
0720 2048 4287 5821 6829 7994 9858
0724 2105 4774 5970 6917 8054
0775 2244 4852 6007 7007 8218
0855 2255 4855 6025 7109 8265
0891 2438 4871 6052 7145 8353
1231 2658 4912 6053 7182 8796


DAY - LION SERIES Dr No:6
1st Prize Rs.50000/- 218217
2nd Prize Rs.7000/- 29536
3rd Prize Rs.3500/-
18439 29121 31350 42248 53867
64578 64909 75626 86300 97735
4th Prize Rs.200/-
0181 0433 3571 4711 4881 4951 5928
6763 7500 8084
5th Prize Rs.100/-
0032 1026 2524 3434 5037 7766 7973
9112 9266 9438
6th Prize Rs.50/-
0177 1090 2525 4315 5655 7429 8556
0330 1163 2685 4342 5740 7461 8598
0391 1387 2886 4656 5772 7485 8599
0534 1522 3032 4742 5974 7497 8618
0545 1531 3035 4749 6180 7701 8663
0591 1621 3097 4755 6352 7728 8970
0704 1742 3177 4796 6471 7736 9058
0741 1790 3499 4807 6611 7785 9426
0754 1875 3741 4859 6645 7918 9832
0803 2053 3841 4990 6764 7998 9925
0825 2111 3923 5188 6797 8001
0830 2338 4044 5268 6849 8028
0865 2376 4093 5334 6893 8354
0950 2506 4145 5540 7007 8474
1060 2511 4246 5576 7077 8538

# భారత్ 'బంగారం'

సంబరాలుచేసుకున్నారు. కామన్‌వెల్త్ గేమ్స్‌లో సింధుకు ఇది మూడో సింగిల్స్ పతకం. ఆ తర్వాత మరో నాలుగు పతకాలు భారత్ సొంతం అయ్యాయి. ఇక 20 ఏళ్ల లక్ష్యసేన్ బ్యాడ్మింటన్ విభాగంలో పురుషుల సింగిల్స్‌లో స్వర్ణం సాధించాడు. మలేసియాకు చెందిన యోంగ్‌చేతిలో 19:21తో ఓపెనింగ్‌సెట్ కోల్పోయినా లక్ష్యసేన్ అద్భుతంగా చివరి రెండుసెట్లలో పుంజుకుని ఆడాడు. రెండోసెట్లోకూడా 8:9తో లక్ష్యసేన్ వెనుకబడ్డాడు. అయితే గంటకుపైగా హోరీహోరీగాసాగిన ఫైనల్‌లో లక్ష్యసేన్ లయ అందుకుని గెలిచాడు. 13 పాయింట్లను సాధించి గెలిచాడు. మూడోసెట్‌లోను అప్రతిహత పోరుతో గెలుపొంది గోల్డ్ మెడల్ సాధించాడు. ఫైనల్‌లో 19:21, 21:9, 21:16 సెట్ల విజయాలతో పతకం సులువుగా అందుకున్నాడు. బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ విభాగంలో ఫైనల్‌కు దూసుకువెళ్లిన భారత ఆటగాళ్లు సాత్విక్ సాయిరాజ్, రాంకిరెడ్డి, చిరాగ్‌శెట్టి జోడీ, ఇంగ్లండ్ ఆటగాళ్లయిన బెన్‌లేన్, సీన్ వెండీల జోడీపై వరుసగా రెండుమ్యాచ్‌ల్లోను 21:15, 21:13తేడాతో విజయం సాధించింది. దీనితో బ్యాడ్మింటన్‌లో భారత్ నేడు మూడో పసిడినికైవసంచేసుకుంది. ఇది కామన్వెల్త్‌క్రీడల్లో బ్యాడ్మింటన్ విభాగంలో భారత్‌కు మంచి ప్రదర్శన అనే చెప్పాలి. ఈగేమ్‌లో గతంలో ఎప్పుడూ కూడా మూడు స్వర్ణాలు సాధించలేదు. భారత్ బ్యాడ్మింటన్‌కు గొప్పరోజుగా మిగిలింది. ఇక పురుషులు టేబుల్ టెన్నిస్‌లోనూ భారత ఆటగాడు శరత్‌కమల్ ఆచంట గెలుపొందాడు. ఇంగ్లండ్ ఆటగాడు లియామ్‌ఫిచ్‌ఫోర్డ్‌తో తలపడిన తుదిపోరులో 4:1తో గెలుపొందాడు. దీనితోభారత్‌కు సోమవారం ఒక్కరోజే నాలుగు పసిడిపతకాలు సాధించినట్లయింది. శరత్ 2006లో మెల్‌బోర్న్‌వేదికగా జరిగిన కామన్‌వెల్త్‌క్రీడల్లో తొలిసారి స్వర్ణం సాధించాడు. మళ్లీ కామన్వెల్త్‌లోఘనతసాధించాడు. కామన్వెల్త్‌క్రీడల్లో శరత్ 13 పతకాలుసాధించాడు. పురుషులు టేబుల్ టెన్నిస్‌లోనే భారత ఆటగాడు జ్ఞానశేఖరన్ సాతియాన్ కాంస్యపతకపోరులో పతకం గెలుపొందాడు. మూడోస్థానంకోసం జరిగినపోరులో ఇంగ్లండ్ ఆటగాడు పాల్‌డ్రింక్ హాల్‌ను 11:9, 11:3, 11:5, 8:11, 9:11, 10:12, 11:9 తేడాతో ఓడించి 4:3తో విజయం సాధించాడు. కామన్వెల్త్ క్రీడల్లో తొలిసారి సింగిల్స్‌లో పతకం సాధించాడు. ఇక సోమవారం హాకీ పురుషుల విభాగంలో ఫైనల్స్‌కు చేరిన భారత జట్టు పూర్తిగా నిరాశనే మిగిల్చింది. తుదిపోరులో ఆస్ట్రేలియా చేతిలో ఘోరంగా ఓడింది. మ్యాచ్‌లో నాలుగు క్వార్టర్లలోనూ సంపూర్ణ ఆధిపత్యంతో ఉన్న ఆసీస్‌జట్టు 7:0తో భారత్‌ను చిత్తుగా ఓడించింది. దీనితో కామన్వెల్త్‌క్రీడల్లో ఆజట్టు వరుసగా ఏడోసారి బంగారంపతకం సాధించినట్లయింది. మరోవైపు ఈ ఓటమితో భారత్ రజతంతో సరిపెట్టుకుంది. ఇక మొత్తంగా భారత్ ఈసారి కామన్వెల్త్‌క్రీడల్లో 61 పతకాలు సాధించింది. వాటిలో 22 స్వర్ణాలు ఉంటే 16 రజతపతకాలు, 23 కాంస్యపతకాలు ఉన్నాయి.

# జీవన్ రెడ్డిపై హత్యాయత్నం కేసు

నిర్ణయించాడు. దీని తరువాత మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఒక పదునైన కత్తిని ప్రసాద్ గౌడ్ ఖరీదు చేశాడు. దీంతో పాటు నాంపల్లిలో ఓ ఆయుధ దుకాణం నుంచి ఎయిర్ పిస్టల్‌ను, కొన్ని చిన్నపాటి పిల్లెట్లను కొన్నాడు. దీంతో పాటు బిహార్‌కు చెందిన మున్నా కుమార్ అనే వ్యక్తి నుంచి 60 వేల రూపాయలు వెచ్చించి జూలై 25 వ తేదీన తపంచాను కొన్నాడు. ఇందు కుగానూ సంతోష్, సుగుణ, సురేందర్ దయావతి అనే ముగ్గురు ప్రసాద్ గౌడ్‌కు సహకరించారు. తపాంచ కొనే సమయంలో దమై సాగర్ అనే వ్యక్తి కూడా వున్నాడు. కాగా ఈ నెల ఒకటవ తేదీన రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో ప్రసాద్ గౌడ్ తన కారులో తపంచా, ఎయిర్ పిస్టల్, కత్తి, చిన్నపాటి పిల్లెట్లతో పాటు బంజా రాహిల్స్‌లోని ఎంఎల్‌ఎ జీవన్ రెడ్డి ఇంటికి వచ్చాడు. కాగా ఈ కేసులో నిందితుడుగా వున్న ప్రసాద్ గౌడ్ ను సోమవారం అరెస్టు చేసి అతని వద్ద నుంచి తపం చా, ఎయిర్ పిస్టల్, చిన్నపాలి పిల్లెట్లను, కారును జప్తు చేశారు. ఎంఎల్ పై హత్యాయత్నం కేసులో ప్రసాద్ గౌడ్‌కు సహకరించినందుకు నిజామాబాద్‌కు చెందిన సుగుణ, సురేందర్, దమై సాగర్ కల్లాడకు చెందిన సంతోష్, బిహార్‌కు చెందిన మున్నా కుమార్‌లు పరారీలో వున్నారు. వీరిని త్వరలో పట్టుకుంటామని డిసిపి తెలిపారు. నిందితుడిని రిమాండుకు తరలించారు.



కటక్‌లో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ నివసించిన ఇంటి వద్ద సోమవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# నేతాజీ నివాసస్థలం సందర్శించిన హోంమంత్రి అమిత్‌షా

**భువనేశ్వర్, ఆగస్టు 8:** కేంద్ర హోంమంత్రి తన ఒడిశాపర్యటనలోభాగంగా కటక్‌లోనినేతాజీ సుభాష్‌చంద్రబోస్ జన్మస్థలాన్ని సందర్శించారు. అక్కడ నేతాజీ చిత్రపటం ముందు నివాళులర్పించారు. కటక్‌నగరంలోని ఒడియాబజార్‌లో నేతాజీ సుభాస్‌చంద్రబోస్ నివసించిన ఇంటికి వెళ్లిన అమిత్‌షాకు సాదర స్వాగతం లభించింది. అంతేకాకుండా అక్కడే ఉన్న నేతాజా మ్యూజియంను కూడా సందర్శించారు. ఈ మ్యూజియంకు జానకినాథ్‌భవన్ అన్న పేరుకుఊడా ఉంది. ఆయనతోపాటు కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇతర పార్టీ సీనియర్ నాయకులు కూడా పాల్గొన్నారు. కటక్‌లోనే ఉన్న లింగరాజ్ దేవాలయాన్ని అత్యంతభద్రతమధ్య సందర్శించి జలాభిషేకం నిర్వహించారు. దేవాలయం లోపల పార్వతీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. షా పర్యటన సందర్భంగా పదిపోలీస్ ప్లాటూన్లు ఆక్కడ బందోబస్తు నిర్వహించాయి. రాష్ట్రబిజెపి అధ్యక్షుడు సమీర్ మోహింతి నివాసంలో ఉపాహారం స్వీకరించిన అనంతరం అక్కడి నుంచి తరలివెళ్లారు. ఒడిశా డైలీ ప్రజాతంత్ర 75వ వార్షికోత్సవాలకు ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్, కేంద్ర మంత్రి అమిత్‌షాలు హాజరయ్యారు.

# సింధును అభినందించిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు8:** కామన్వెల్త్ క్రీడల్లో బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు స్వర్ణ పతకం సాధించడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీవీ పింధుకు శుభాకాంక్షలు తెలిపి, ఆమెను అభినందించారు. ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హోమ్‌లో జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల్లో బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ ఫైనల్లో సింధు విక్టరీ కొట్టింది. కెనడా క్రీడాకారిణి మిచ్చెల్‌లీపై విజయం సాధించి పిసిడి పతకాన్ని పట్టేసుకున్నది.

# త్యాగనిరతికి, సహనానికి మొహర్రం ప్రతీక: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు8:** త్యాగనిరతికి, సహనానికి మొహర్రం (ఆగస్టు 9) ప్రతీక అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. త్యాగాలకు ప్రతీకగా సాగే 'పీర్ల' ఊరేగింపును తెలంగాణ వ్యాప్తంగా ముస్లింలతో పాటు హిందువులూ కలిసి జరుపుకుంటున్నారని సిఎం కెసిఆర్ తెలిపారు. మతాలకతీతంగా హిందూ, ముస్లింల సఖ్యతను, ఐక్యతను గంగా జమునా తెహజీ బ్‌ను మొహర్రం చాటి చెప్తుందని సిఎం తెలిపారు.

# రాజీనామా ఆమోదం

నియోజకవర్గ స్థానం ఖాళీ అయినట్లుగా అసెంబ్లీ అధికార వర్గాలు కేంద్ర ఎన్నికల సంఘానికి సమచారం ఇస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. కాగా, గవర్నర్ తమిళిసైను కలిసేందుకు రాజగోపాల్‌రెడ్డి అపాయింట్‌మెంట్ కోరారు. 2018 డిసెంబర్‌లో మునుగోడు ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి గెలుపొందిన విషయం తెలిసిందే. అంతకు ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ అరాచక, కుటుంబ పాలనకు వ్యతిరేకంగా తన రాజీనామా అంశం ముందుకు వచ్చిందన్నారు. కెసిఆర్ చేతిలో చిక్కిన తెలంగాన తల్లిని కాపాడుకోవాలని ప్రజలను కోరారు. ఇదిలా ఉండగా, మునుగోడు నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఉప ఎన్నిక ఎప్పుడు ఉండబోతుందో నన్న ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది,. రాజకీయ పార్టీలు ఇప్పటికే మునుగోడులో నిలబెట్టే అభ్యర్థిపై కసరత్తు మొదలు పెట్టాయి. నవంబర్‌లో హిమాచల్‌ప్రదేశ్, డిసెంబర్‌లో గుజరాత్ ఎన్నికలు జరగనుండటంతో మునుగోడు ఉపఎన్నిక కూడా నవంబర్‌లో నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం యోచిస్తున్నట్లు తెలిసింది. ఈనెల 21న చౌటుప్పల్‌లో భారీ సభకు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఏర్పాట్లు ప్రారంభించారు. అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డాలతో భేటీ అయి ఈనెల 21న చేరికకు ముహూర్తం ఖరారు చేసుకున్నారు. మూడు లక్షల మందితో సభ నిర్వహించే యోచనలో ఉన్నట్లు తెలిపారు.




# ఆసియాకప్‌కు టీమిండియా రెడీ!

**ముంబయి:** టి20 ప్రపంచకప్ పోటీలకు ముందే జరగనున్న ఆసియా కప్‌టోర్నీకి టీమిండియా సిద్ధం అయింది. ఈనెల 27నుంచి యుఎఇ వేదికగా జరగనున్న క్రికెట్ ఆసియా కప్ టోర్నీకి జట్టును బిసిసిఐ సోమవారం రాత్రిప్రకటించింది. టోర్నీలోపాల్గొనే ఆటగాళ్ల జాబితాను విడుదలచేసింది. గాయం కారణంగా కీలకబౌలర్లు బుమ్రా, హర్షల్‌పటేల్‌లు దూరం అవుతున్నారు. వాళ్లు ప్రస్తుతం బెంగళూరులోని ఎన్‌సిఎలో కోలుకుంటున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, వైస్‌కెప్టెన్‌గా కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లి, సూర్యకుమార్‌యాదవ్, రిషబ్‌పంత్, దీపక్‌హుడా, దినేశ్‌కార్తీక్, హార్ధిక్ పాండ్యా, జడేజా, అశ్విన్, చైహాహల్, భువనేశ్వర్, రవిబిష్ణోయ్, అర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్‌లు జట్టులో ఎంపికయ్యారు. ఈనెల 27నుంచి సెప్టెంబరు 11 వరకూ యుఎఇలో ఆసియాకప్‌పోటీలు జరుగుతాయి. రెండోరోజే గ్రూప్‌ఏ విభాగంలో భారత్ పాక్ జట్లు 28వ తేదీ తలపడుతున్నాయి. గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో పాక్‌చేతిలో ఓటమిపాలయిన టీమిండియా ప్రతీకారంకోసం ఎదురుచూస్తోంది. ఆసియాకప్‌ను ఈ ఏడాది టి20 ఫార్మాట్‌లోనిర్వహించాలని ఏసియన్‌క్రికెట్ కౌన్సిల్‌యోచిస్తోంది. తొలుత శ్రీలంక వేదికగా నిర్వహించాలనినిర్ణయించినా అక్కడి అనిశ్చితి కారణంగా వేదికను యుఎఇకి మార్చారు. దుబాయి, షార్జా మైదానాల్లో ఈపోటీలు జరుగుతాయి. ఈసారి మొత్తం ఆరుజట్లు పోటీపడతున్నాయి. భారత్ పాకిస్థాన్, శ్రీలంక ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌తోపాటు ఆసియా ఖండానికి చెందిన మరోజట్టు తలపడుతుంది. ఆరోజట్టును క్వాలిఫయర్‌ద్వారా డిసైడ్‌చేస్తారు. ఆగస్టు 20నుంచి యుఎఇ, కువైట్, సింగపూర్, హాంకాంగ్ జట్లతో క్వాలిఫయర్‌మ్యాచ్లఉ జరుగుతాయి. ఈమ్యాచ్‌ల్లో తలపడి అందులోని ఒక జట్టు ఆసియాకప్ టోర్నీకి అర్హత సాధిస్తుంది. మొత్తం ఆరుజట్లను రెండుగ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్‌ఎలో భారత్, పాకిస్థాన్, క్వాలిఫయర్ జట్లు ఉన్నాయి. గ్రూప్‌బిలో శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ జట్లు ఉన్నాయి. తొలుత భారత్ గ్రూప్‌ఏలోని పాక్ క్వాలిఫయర్‌జట్టుతో లీగ్‌మ్యాచ్‌లు ఆడుతుంది. గత ఆసియాకప్ 2018లో భారత్‌విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే.

ఆట

## ఒత్తిడి వల్లనే ఫైనల్స్‌లో విక్టరీ

# సాధించలేకపోతున్నాం

### టీమిండియా ఉమన్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్



**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌గేమ్స్ లోక్రికెట్ గోల్డెమెడల్ మ్యాచ్‌లో గెలుపు అంచుల్లో భారత మహిళాజట్టు ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలయింది. భారత మహిళల క్రికెట్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ ఫైనల్స్‌లో బ్యాటింగ్ విషయంలోచేసిన తప్పులు ఖండించింది. 162 పరుగుల విజయంలక్ష్యంతో బరిలోకిదిగిన భారత్ 9 పరుగుల తేడాతోనే ఓటమి పాలయింది. దీనితోఆస్ట్రేలియా పోడియంపైనా గోల్డ్‌మెడల్ అందుకోగా భారత్ సిల్వర్‌తో సరిపెట్టుకుంది. కొన్నేళ్లలో భారత్‌మెగా టోర్నీఫైనల్‌లో ఓడిపోవడం ఇది మూడోసారి. చాలాసార్లు మెగా టోర్నీ ఫైనల్ మ్యాచ్‌ల్లో అవేతప్పులుచేసినట్లు కౌర్ వెల్లడించింది. తప్పులు పునరావృతం చేయడం మానేస్తేనే జట్టుమెరుగుపడుతుందన్నారు. బిగ్‌టోర్నీ ఫైనల్స్‌లో ప్రతిసారీ మేం బ్యాటింగ్‌లో ఒకేరీతిలో తప్పులుచేసామని, అదిమేం మెరుగు పరుచుకోవాలని, లీగ్‌దశలో లేదా ద్వైపాక్షిక సిరీస్‌లో ఈతప్పులుచేయలేమని ఎందుకో ఫైనల్ మ్యాచ్‌ల్లో మాత్రం తప్పులు దొర్లుతున్నాయని అన్నారు. ఫైనల్‌మ్యాచ్ ప్రెషర్ మామైండ్‌ని ఎక్కడో బ్లాంక్‌చేస్తోందని అదే అసలు ప్రాబ్లమ్ అవుతోందని హర్మన్‌ప్రీత్ వెల్లడించింది. చివరి ఆరువోర్లలో భారత్‌కు 50 పరుగులు అవసరమైతే టీమిండియా గెలుపుఖాయం అనిపించింది. తర్వాత 13 పరుగుల వ్యవధిలోనే ఐదు వికెట్లు నష్టపోయిన భారత్ తీవ్ర కష్టాల్లోపడింది. అందువల్లనే భారీ మూల్యం చెల్లించింది. జట్టులోమరో నికార్సయిన బ్యాటర్ అవసరముందని హర్మన్ అభిప్రాయపడింది. జట్టులో మరో నికార్సయిన బ్యాటర్‌కోసం చూస్తున్నామని అదనపు బ్యాటర్ ఉంటే వికెట్లు నష్టపోబోమని ఆమె చెపుతోంది. తొలుత రెండు వికెట్లు పడిన తర్వాత జెమీమారోడ్రిగ్స్, నేను కలిసి భాగస్వామ్యం జట్టుకు ఎంతో కీలకం అయిందని వెల్లడించింది. ఏదిఏమైనా కామన్వెల్త్ ఫైనల్ మ్యాచ్ మాకు ఒక పాఠం లాంటిదని చెప్పుకొచ్చింది. కొన్నిసార్లు కొన్ని అంశాలను నియంత్రించలేమని అయినా చివరినిమిషం వరకూ గెలుపుబాటలోనే నడిచామని, పూజావస్త్రాకర్ లేదా నేను చిరివరకూ ఉంటే గేమ్‌ను గెలిచేవాళ్లమేనని కానీ అది జరగలేదని హర్మన్‌ప్రీత్ వెల్లడించింది. గోల్డ్ మిస్ అయినాజట్టు ఆటతీరుపట్ల కౌర్ సంతోషం వ్యక్తంచేసింది. కామన్వెల్త్‌గేమ్స్‌లో మా ఆటతీరు అద్భుతంగా వచ్చిందని ఈక్రీడల్లో ఆడటం ఇదేమొదటిసారి అని వెల్లడించింది. తొలిసారి టోర్నీలో రజతం సాధించడం సంతోషంగా ఉందని చెప్పింది.

## నేపాల్‌క్రికెట్‌జట్టు కోచ్‌గా మనోజ్‌ప్రభాకర్

**ఖాట్మండు:** నేపాల్‌క్రికెట్‌జట్టు హెడ్‌కోచ్‌గా భారత మాజీ క్రికెటర్‌మనోజ్‌ప్రభాకర్ ఎంపికయ్యాడు. నేపాల్‌క్రికెట్ అసోసియేషన్ అధికారికంగాప్రకటించింది. మనోజ్‌ప్రభాకర్ గతంలో కోచ్‌గా పనిచేసిన అనుభవం ఉంది. ఆతడు రాజస్థాన్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ వంటి రంజీ జట్లకు కోచ్‌గా పనిచేసాడు. అలాగే టి20 ప్రపంచకప్ 2016 సమయంలో ఆఫ్ఘనిస్తాన్జట్టుకు బౌలింగ్‌కోచ్‌గా కొనసాగాడు. ఇక 39 టెస్టులు, 130 వన్డేల్లో భారత్‌తరపున ప్రభాకర్ ఆడాడు. 1980నుంచి 1990లో భారత జట్టులోకీలక ఆటగాడిగా ప్రభాకర్ ఉన్నాడు. ఆతడు తన అంతర్జాతీయ కెరీర్‌లో 3500 పరుగులతోపాటు 253 వికెట్లుసాధించాడు. భారత మాజీ స్టార్ ఆల్‌రౌండర్‌మనోజ్‌ప్రభాకర్‌ను నేపాల్ జాతీయ క్రికెట్‌జట్టు ప్రధానకోచ్‌గా నియమించాం. నేపాల్‌జట్టును పటిష్టమైన జట్టుగా తీర్చిదిద్దుతారని భావిస్తున్నట్లు క్రికెట్‌నేపాల్‌బోర్డు ట్వీట్‌చేసింది.

## నిరాశపరిచిన భారత్ పురుషుల హాకీజట్టు

### ఆసీస్ చేతిలోఓటమి, రజత పతకంతో సరి



**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో ఈసారి హాకీ టీమ్ ఎలాగైనా మెడల్‌సాధిస్తుందన్న ఆశలకు గండికొట్టింది. ఫైనల్‌మ్యాచ్‌లోఆస్ట్రేలియా చేతిలో పరాజయం పాలయింది. సిల్వర్‌మెడల్‌తో సరిపెట్టుకుంది. ఫైనల్‌లో భారత్‌కు ఇది మూడో ఓటమి కావడం గమనార్హం. ఈ మూడుసార్లు ప్రత్యర్థి ఆస్ట్రేలియానే. మరోవైపు బ్యాడ్మింటన్‌లో భారత క్రీడాకారులు పతకాల పంటపండించారు. ఆస్ట్రేలియా చేతిలో 0:7తో ఓటమి పాలయింది. ఫైనల్‌పోరు ఏకపక్షంగా సాగింది. ఈ గేమ్స్‌లో నాలుగు క్వార్టర్లలోనూ పూర్తి ఆధిపత్యం సాధించిన ఆసీస్‌జట్టు భారత్‌ను 7:0తో ఓడించింది. మొత్తం మీద భారత్ ఈసారి కామన్వెల్త్ గేమ్స్‌లో 61 పతకాలుసాధించింది. వీటిలో 22స్వర్ణపతకాలు 16 రజతాలు, 23 కాంస్యపతకాలున్నాయి. పతకాల పట్టికలో భారత్ నాలుగోస్థానంలో ఉంది. కామన్వెల్త్‌గేమ్స్‌లో పురుషుల హాకీ విభాగంలో అన్నిసార్లు స్వర్ణపతకం సాధించిన జట్టుగా ఆస్ట్రేలియా చరిత్ర సృష్టించింది. కామన్వెల్త్‌క్రీడల్లో ఆస్ట్రేలియా పురుషుల హాకీ జట్టు ఆరుసార్లు గోల్డ్‌మెడల్‌సాధించి తిరుగులేని జట్టుగా నిలిచింది. అలాగే కామన్వెల్త్‌క్రీడల్లో భారత పురుషులజట్టు ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఇప్పటివరకూ మూడుసార్లు ఓటమి పాలయి రజత పతకంతో సరిపెట్టుకుంది. 2010లో 0:8తోను, 2014లో 0:4తోను, ఈసారి 0:7తోను ఓటమి పాలయింది. 2018 లో నాలుగోస్థానంలో, 1998లో నాలుగోస్థానంలో 2006లో ఆరోస్థానంలో భారత్ హాకీజట్టునిలిచింది.




### వెన్ను గాయంతో ఆసియాకప్‌కు

## బుమ్రా దూరం!

**న్యూఢిల్లీ:** టీమిండియాలో పేస్‌దళనాయకుడు జస్‌ప్రీత్‌బుమ్రా ఈనెల 27నుంచి ప్రారంభం అవుతున్న ఆసియాకప్ టి20 టోర్నమెంట్‌కు దూరం అయ్యాడు. భారత జట్టును సోమవారం ప్రకటించాల్సి ఉంది. ఈలోపే బుమ్రా ఆసియాకప్‌కు దూరం అవుతున్నట్లు వినవచ్చింది. అయితే అధికారికంగా ధృవీకరించలేదు. ఆతడు ఆసియా కప్‌లో ఆడబోడు. ఆతను మా ప్రధాన బౌలర్ కానీ టి20 ప్రపంచకప్‌కు ముందు మేంఆతడిని జాగ్రత్తగా ఉంచాలనుకుంటున్నాం.అందువల్ల ఆతడిని ఆసియా కప్ టీమ్‌లోకి ఎంపికచేయడంలేదు. ఆతడు వీలనంత తొందరగా కోలుకోవాలని భావిస్తున్నట్లు బిసిసిఐకి చెందిన ఒక అధికారి తెలిపాడు.

## దులీప్‌ట్రోఫీతో దేశవాళీ క్రికెట్‌టోర్నీలు స్టార్ట్




**న్యూఢిల్లీ:** బిసిసిఐ భారత దేశవాళీ సీజన్ 2022 షెడ్యూలునుప్రకటించింది.సీజన్‌లో 1500కిపైగా మ్యాచ్‌లు జరుగుతాయి. ఈసీజన్ సెప్టెంబరు మొదటివారంలోప్రారంభం అవుతుంది. 2023 మార్చినెల చివరివరకూ కొనసాగుతాయి. ప్రతిష్టాత్మకమైన దులీప్‌ట్రోఫీతో సీజన్‌ప్రారంభం అయింది. దీని తర్వాత ఇరానీ కప్ జరుగుతుంది. దులీప్‌ట్రోఫి సెప్టెంబరు 8నుంచి 25వరకూనాకౌట్‌ప్రాతిపదికన జరుగుతుంది. ఆరుజోన్‌లు నార్త్, సౌత్, సెంట్రల్, వెస్ట్, ఈస్ట్, నార్త్‌ఈస్ట్ జోన్లలో ఈపోటీలుంటాయి. డే టోర్నమెంట్లలో సయ్యద్‌ముస్తాక్ ఆలీ ట్రోఫీ, విజయ్ హజారేట్రోఫీలు తర్వాత జరుగుతాయి. ఇవిరెండు వైట్‌బాల్ టోర్నీలు. ఈ టోర్నీల్లో 38 జట్లు పాల్గొంటాయి. మూడుగ్రూపుల్లో 8జట్లు ఉంటాయి. రెండుగ్రూపుల్లో ఏడుజట్లు ఉంటాయి. ఇక రంజీట్రోఫీ డిసెంబరు 13నుంచి ప్రారంభం అవుతుంది. ఎలైట్, ప్లేట్ రెండు గ్రూపుల్లో నడుస్తుంది. లీగ్‌మ్యాచ్‌లు డిసెంబరు13న ప్రారంభిస్తారు. ప్లేట్ లీగ్ జనవరి 29న ముగుస్తుంది. ఎలైట్‌గ్రూప్ ఫిబ్రవరి 20న ముగుస్తుంది. తర్వాత క్వార్టర్స్, సెమీఫైనల్స్, ఫైనల్‌మ్యాచ్‌లు జరుగుతాయి. ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్ 2023 ఫిబ్రవరిలో దక్షిణాఫ్రికాలోజరగాల్సి ఉన్నందున మహిళల క్యాలెండర్ సీనియర్ మహిలల టి20 ట్రోఫీతో అక్టోబరు 11న ప్రనారంభిస్తారు. నవంబరు ఐదునఈ ట్రోఫీ ముగుస్తుంది. తర్వాత సీనియర్ మహిళల ఇంటర్‌జోనల్ టి20,టి20 ఛాలెంజర్లు జరుగుతాయి. తర్వాత సీనియర్‌మహిళల వన్డే ట్రోఫీ, ఇంటర్‌జోనల్ వన్డేలు జరుగుతాయి. ఈసీజన్‌లో సీనియర్‌మహిళల ఇంటర్‌జోనల్ టి20 వన్డేట్రోఫీలు తిరిగిప్రవేశపెట్టడం గమనార్హం. ఇక దేశవాళీ టోర్నీల్లో తొలిసారి అండర్16 వన్డేటోర్నీలు ప్రవేశపెట్టారు. బాలికలకోసం ఈ టోర్నీ జరుగుతుంది. బాలికలకు చిన్నవయసులోనే పోటీ క్రికెట్ అనుభూతిని అందిచేందుకు దోమదంచేస్తుంది. అండర్19స్థాయికి వారిని రాటుదేలుస్తుంది. మహిళల అండర్ 19 టి20 ట్రోఫీ, మహిళల అండర్19 టి20 చాలెంజర్ అక్టోబరు ఒకటినుంచి నవంబరు ఏడువరకూ షెడ్యూలుచేసారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు


**ముంబై, ఆగస్టు 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో స్వల్ప ఒడుదుడుకులకు లోనైనప్పటికీ, ఇంట్రాడే గరిష్టాలను నమోదు చేశాయి. అంతర్జాతీయ ప్రతికూల సంకేతాలు ప్రారంభంలో మార్కెట్లను కొంత కలవరపెట్టాయి. కానీ దేశీయంగా ఉన్న సానుకూలతలు సూచీలకు అండగా నిలిచాయి. దీంతో ఆసియా-పసిఫిక్ మార్కెట్లు సానుకూలంగా కదలాడాయి. ఐరోపా మార్కెట్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. మరోవైపు చమురు ధరలు దిగిరావడం, ఎఫ్ఐఐల కొనుగోళ్లు ఊపందుకోవడం కూడా సూచీలకు కలిసొచ్చింది. సెన్సెక్స్ చివరికి 465.14 పాయింట్లు పెరిగి 58,853.07 పాయింట్ల వద్ద స్థిరపడింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 122.75 పాయింట్లు పుంజుకొని 17,520.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో




రూపాయి విలువ రూ.79.63వద్ద ట్రేడయింది. మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, హెచ్‌డిఎఫ్‌సి, డాక్టర్‌రెడ్డీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్, మారుతి సుజుకీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, విప్రో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, టెక్ మహీంద్రా వంటి షేర్లు క్షీణించాయి.

# బంగ్లాదేశ్‌లో చుక్కలనంటిన ఇంధన ధరలు

**ఢాకా, ఆగస్టు 8:** ఇంధన సంక్షోభం సుడి గుండంలో ఇప్పుడు బంగ్లాదేశ్ చిక్కుకుంది. గతంలో ద్వీపదేశం శ్రీలంకలో చూసిన పరిస్థితులూ ప్రస్తుతం కనిపిస్తున్నాయి. ఎందుకంటే చరిత్రలో



ఎన్నడూ లేని విధంగా బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇంధన ధరలను 52శాతానికి పెంచింది. ఇది ఆ దేశ చరిత్రలోనే అత్యధిక మని తెలుస్తోంది. దీంతో బంగ్లాదేశ్‌లో నిరసనలు చెలరేగాయి. 1971లో బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది అత్యధిక స్థాయి అని ఫ్రీ ప్రెస్ జర్నల్ తన కథనంలో తెలిపింది. బంగ్లాదేశ్ పెట్రోలియం కార్పొరేషన్ ఒక ప్రకటనలో తక్కువ ధరలకు ఇంధనాన్ని విక్రయించడం ద్వారా ఫిబ్రవరి నుంచి జులై మధ్య భారీ నష్టాలను చవిచూసినట్లు లెక్కలు చెబుతున్నాయి. బంగ్లాదేశ్ ప్రభుత్వం కొత్త ధరలను ప్రకటించడంతో అనేక మంది వాహనదారులు పెట్రోల్ బంకులకు క్యూ కట్టారు. తన వాహనాల్లో ఇంధనాన్ని ట్యాంకు ఫుల్ చేయించుకునేందుకు తహతహలాడుతున్న విడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇంతలో ఢాకాలోని మహ్మద్‌పూర్, అగర్‌గావ్, మాలీబాగ్‌తో పాటు మరిన్ని ప్రాంతాల్లో అనేక పెట్రోల్ బంకులు తమ కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశాయి. పెట్రోల్ ధర లీటరుకు 51.7శాతం పెరిగి 135 టాకాలకు చేరుకుంది. అదే సమయంలో కిరోసిన్, డీజిల్ ధర 42.5శాతం పెరగడంపై ప్రజలు ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో ఆగ్రహించిన ప్రదర్శనకారులు దేశవ్యాప్తంగా వీధుల్లోకి వస్తున్నారు. భారీగా ధరల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రష్యా అంతర్జాతీయ మార్కెట్లకు చమురు, గ్యాస్ అతిపెద్ద ఎగుమతిదారు.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 100 |
| డ్రెస్డ్ | (Dressed) | 122 |
| విత్ స్కిన్ | (with skin) | 177 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 201 |

## మొండిబకాయిలు రూ.6.42 లక్షల కోట్లు రికవరీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటి వరకు మొత్తం రూ.6.42 లక్షల కోట్ల విలువైన మొండి బకాయిలు, రైట్ ఆఫ్ రుణాలను రికవరీ చేశాయని ఓ నివేదిక వెల్లడించింది. ప్రభుత్వ గణాంకాల ఆధారంగా 98.5 శాతం ఉద్దేశపూర్వక ఎగవేతదారులపై దావా వేసినట్లు తెలుస్తోంది. 2015-16 నుంచి 2020-21 మధ్య కేంద్ర ప్రభుత్వం పిఎస్‌బిలకు రూ.3.36 లక్షల కోట్ల మూలధన సాయాన్ని అందించగా, బ్యాంకులు బహిరంగ మార్కెట్ల నుంచి అదనంగా మరో రూ.2.99 లక్షల కోట్ల నిధులను సేకరించాయని గణాంకాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే పిఎస్‌బిల మొండి బకాయిల భారాన్ని భర్తీ చేసే కీలకమైన సూచి ప్రొవిజన్ కవరేజ్




రేషియో 2015 మార్చి చివరిలో ఉన్న 46శాతం నుంచి 2021-22 చివరి నాటికి 86.9 శాతానికి మెరుగుపడింది. సమీక్షించిన కాలంలో పిఎస్‌బిలు సాధించిన మొత్తం రికవరీలో నిరర్ధక ఆస్తుల నుంచి రూ.5.17 లక్షల కోట్లు, రూ.1.24 లక్షల కోట్లను రైట్ ఆఫ్ ఖాతాల నుంచి సేకరించినట్లు గణాంకాలు పేర్కొన్నాయి. ఇక ఉద్దేశపూర్వకంగా ఎగవేసిన వారిలో 12,265 మంది ఉండగా, వారిలో 12,076 మందిపై దావా వేయగా, 40.2శాతం మందిపై ఎఫ్ఐఆర్‌లు, 75.5శాతం మంది ఇతర చర్యలు తీసుకున్నట్లు నివేదిక వెల్లడించింది.

# ఐపిఒకు సిర్మా ఎస్‌జిఎస్ టెక్నాలజీ




**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** దాదాపు రెండున్నర నెలల తర్వాత మార్కెట్లోకి తొలి ఐపిఒ రానుంది. ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సేవల సంస్థ సిర్మా ఎస్‌జిఎస్ టెక్నాలజీ, పబ్లిక్ ఇష్యూ ఆగస్టు 12న ప్రారంభం కానుంది. మే 24-26 తేదీల్లో వచ్చిన ఏథర్ ఇండస్ట్రీస్ పబ్లిక్ ఇష్యూ తర్వాత వస్తున్న ఐపిఒ ఇదే. దీని ఇష్యూ ధర రూ.209-220గా నిర్ణయించారు. సిర్మా ఎస్‌జిఎస్ రూ.766 కోట్లు విలువ చేసే తాజా షేర్లతో పాటు 33.69 లక్షల ఈక్విటీ షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉన్నాయి. గరిష్ట ధర వద్ద కంపెనీ రూ.840 కోట్లు సమీకరించింది. ఆగస్టు 18న ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ముగియనుంది. ఐపిఒలో సమీకరించిన నిధులను మూలధన వ్యయాల అవసరాలతో పాటు తయారీ, పరిశోధన కార్యకలాపాల విస్తరణకు వినియోగించనున్నారు. కొన్ని నిధుల్ని నిర్వహణ మూలధనం, జనరల్ కార్పొరేట్ అవసరాలకు కూడా కేటాయించనున్నారు. ఇష్యూలో సగం షేర్లను అర్హత గల సంస్థాగత కొనుగోలుదారులు, 35శాతం, రిటైల్ ఇన్వెస్టర్లు, 10శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు కేటాయించారు.

# ఉడాన్ పథకంతో పట్టణాలకు విమాన సర్వీసులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** దేశ పౌర విమానయాన రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా పేర్కొన్నారు. కొత్త విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్ సేవలను కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా జెండా ఊపి ప్రారంభించారు. ముంబై నుంచి బయలుదేరిన తొలి విమానం అహ్మదాబాద్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా జ్యోతిరాధిత్య సింధియా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా విమానయాన రంగం దశాబ్దకాలంగా తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. గతంలో విమానయాన రంగంలోకి అనేక కొత్త సంస్థలు ప్రవేశించాయని, అయితే గత పదేళ్లుగా అనేక సంస్థలు మూతపడ్డాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దూరదృష్టితో



సామాన్య, మధ్య తరగతి ప్రజలకు విమానయాన సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. విమాన ప్రయాణం అంటే సంపన్న వర్గాలకు మాత్రమే పరిమితమనుకునే పరిస్థితుల నుంచి ఉడాన్ పథకం ద్వారా విమాన ప్రయాణాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చామని సింధియా తెలిపారు. ఎయిర్ కనెక్టివిటీని విస్తరించడంతోపాటు, గత ఐదేళ్ల కాలంలో లక్షా 50 వేలకుపైగా విమానాలను ప్రారంభించామన్నారు. ఉడాన్‌పథకం ద్వారా ఈ ఘనతను సాధించమని తెలిపారు. తక్కువ ధరలకే విమాన టిక్కెట్లు సాధారణ ప్రజలకు అందుబాటులో వచ్చాయని పేర్కొన్నారు. 2టైర్, 3టైర్ నగరాలకు విమానయాన సేవలను విస్తరించి, మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా సామాన్య ప్రజల ఆకాంక్షలను తమ ప్రభుత్వం నెలవేరుస్తుందని కేంద్రం మంత్రి తెలిపారు.

# వాణిజ్యం

## రెండో యేడాదీ వేతనం తీసుకోని అంబానీ

**ముంబై, ఆగస్టు 8:** అపర కుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ వరుసగా రెండో యేడాదీ ఒక్క రూపాయి వేతనం కూడా తీసుకోలేదు. ఈ మేరకు 2021-22 ఆర్థిక సంవత్సరానికి ఆయన వేతనాన్ని 'సున్నా' చూపిస్తూ రిలయన్స్ తన వార్షిక నివేదిక విడుదల చేసింది. కరోనా మహమ్మారి కారణంగా వ్యాపారాలు, ఆర్థిక వ్యవస్థ కుదేలవుతున్న నేపథ్యంలో వార్షిక వేతనాన్ని స్వచ్ఛందంగా వదులుకుంటున్నట్లు అంబానీ 2021-22లో ప్రకటించారు. దాన్ని తదుపరి ఆర్థిక సంవత్సరానికీ కొనసాగించారు. ఈ రెండు సంవత్సరాల్లో అంబానీ ఎటువంటి అలవెన్సులు, ముందస్తు ఖర్చులు, రిటైర్‌మెంట్ ప్రయోజనాలు, కమీషన్లు, స్టాక్ ఆపర్షన్లను పొందలేదు. చివరిసారి ఆయన 2019-20 ఆర్థిక సంవత్సరానికి గానూ 15కోట్ల రూపాయల వేతనం అందుకున్నారు.



12యేళ్లుగా ఆయన జీతంలో ఎటువంటి మార్పులేదు. రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ హోదాలో 2008-09 నుంచి జీతభత్యాలు, కమీషన్ అన్నీ కలిపి యేడాదికి రూ.15 కోట్లే తీసుకుంటున్నారు. యేటా దాదాపు రూ.24 కోట్లను వదులుకుంటున్నారు.

## స్టార్టప్స్‌లో 7.46లక్షల ఉద్యోగాలు !

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** దేశీయ సార్టప్ వ్యవస్థ ఇప్పటివరకూ 7.46 లక్షల ఉద్యోగులు కల్పించిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ పేర్కొంది. 49శాతం స్టార్టప్‌లు ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల నుంచే ఉండడం దేశ యువత సామర్థ్యాలకు నిదర్శనమని ఒక అధికారిక ప్రకటనలో వివరించింది. తొలి 10వేల అంకుర సంస్థలను గుర్తించేందుకు 808 రోజులు పట్టగా, మలి 10వేల స్టార్టప్‌లకు 156 రోజుల్లోనే గుర్తింపు లభించిందని పేర్కొంది. ప్రపంచంలోనే అత్యధికంగా రోజుకు 80 అంకుర సంస్థలు గుర్తింపు పొందుతుండటమనేది స్టార్టప్‌ల సంస్కృతికి భవిష్యత్తు ఆశావహంగా ఉండనుందని తెలియచేస్తోందని వివరించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Superior Printers (P) Ltd. and published at plot No. 4 - 40/1, Alugunoor, Karimnagar-505527, Ph:2223355, 2277034, 35, FAX:2277036 ; Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No.APTEL/2001/7563.Postal Licence Regd. No. H/KAR/89/12-14